జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500
కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600
Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 16 సంచిక 92 విశాఖపట్నం శుక్రవారం 24 నవంబరు 2023 8 పేజీలు వెల : 5.00

## విశాఖలో ప్రభుత్వ శాఖల కార్యాలయాల ఏర్పాటు..
# భవనాలు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ

విశాఖ: ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం నుంచే పరిపాలన



అంశంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. విశాఖ రిషికొండ మిలీనియం టవర్స్‌లో మంత్రులు, అధికారుల క్యాంపు కార్యాలయాలను కమిటీ గుర్తించింది. . ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటనల సమయంలో వినియోగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా, కమిటీ నివేదిక మేరకు సీఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం నుంచే పరిపాలన అంశంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. విశాఖ రిషికొండ మిలీనియం టవర్స్‌లో మంత్రులు, అధికారుల క్యాంపు కార్యాలయాలను కమిటీ గుర్తించింది. ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటన సమయంలో భవనాల వినియోగంపై కమిటీ, ఆర్థిక శాఖ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ కార్యదర్శిల నివేదిక మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. రిషికొండ మిలినియం టవర్స్‌లో మంత్రులు, అధికారుల క్యాంప్ కార్యాలయాలకు సంబంధించి స్థలాలను కమిటీ గుర్తించింది. ముఖ్యమంత్రి, మంత్రులు ఉత్తరాంధ్రలో సమీక్షలకు వెళ్లినప్పుడు ఉపయోగించేందుకు మిలినియం టవర్స్‌లో ఏ, బీ టవర్స్‌ను కేటాయించారు. ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటనల సమయంలో వినియోగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా, కమిటీ నివేదిక మేరకు సీఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో మంత్రులు, ఉన్నతాధికారులు, శాఖల కార్యదర్శులకు భవనాలు ఉన్నాయి. అయితే సీఎం క్యాంపు కార్యాలయం ఎక్కడో జీవోలో స్పష్టంగా పేర్కొనలేదు ప్రభుత్వ శాఖల సొంత భవనాలు, స్థలాలను తొలి ప్రాధాన్యంగా వినియోగించాలని తెలిపారు. ఇక వివిధ శాఖలకు చెందిన సొంత భవనాలను ఆయా శాఖల మంత్రులు, ఉన్నతాధికారులు, కార్యదర్శులకు కేటాయించారు. సొంత భవనాలు లేని శాఖలు, అధికారుల కార్యాలయాలకు మిలినియం టవర్స్‌ను వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం 2 లక్షల 27వేల చదరపు అడుగుల ప్రభుత్వ భవనాల స్థలాలు గుర్తించారు. మిలినియం టవర్స్‌లో లక్ష 75 వేల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్‌ను గుర్తించినట్టు సమాచారం.

# గతంలో మొక్కుబడిగా పథకాలు: జగన్




అమరావతి: గత ప్రభుత్వంలో పథకాలు మొక్కుబడిగా ఉండేవని.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి న్నారు. ఇవాళ వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా ఆర్థిక సాయాన్నిరిలీజ్ చేశారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బటన్ నొక్కి.. ఈ ఏడాది జూలై–సెప్టెంబర్ త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 10,511 జంటలకు వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా నిధులు.. లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు.. ఈ దఫాలో 10,511 జంటలకు సంబంధించిన రూ. 81.64 కోట్ల ఆర్థిక సాయాన్ని.. వధువుల తల్లుల ఖాతాల్లో ఏపీ ప్రభుత్వం జమ చేసింది. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. పేద వర్గాల ప్రజలకు ఆర్థిక సాయం అందించడం సంతోషకరమని, ఇప్పటివరకూ మూడు పర్యాయాలు కళ్యాణమస్తు, షాదీ తోఫా అందించామని తెలిపారు. పేదింటి పిల్లలు విద్యావంతులు కావాలన్న ముఖ్య ఉద్దేశంతోనే ఈ పథకానికి 10వ తరగతి అర్హతలు పెట్టాం.. దీంతో బాల్య వివాహాలు తగ్గుతాయని తెలిపారు.. పేదలందరికీ విద్య అందించడంలో భాగంగా విద్యాసంస్కరణలు తీసుకొచ్చాం. ప్రజలంతా ఉన్నత విద్య వైపునకు వెళ్లడానికే మోటివేషన్ చేయడం ఈ పథకం లక్ష్యంగా చెప్పుకొచ్చారు.. ఎస్సీ, ఎస్టీ ఆడపిల్లల కుటుంబాలకు రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం, బీసీ కుటుంబాలకు రూ. 50 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని వెల్లడించారు. జూలై– అక్టోబర్, 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 10,511 జంటలకు లబ్ధి చేకూరగా.. 81.64 కోట్ల రూపాయలను వధువుల తల్లుల ఖాతాల్లో జమ చేశారు.. అయితే, ఇప్పటి వరకు ఈ పథకం కింద వైఎస్ జగన్ సర్కార్ అందించిన మొత్తం సాయం 349 కోట్ల రూపాయలు కాగా.. 46 వేల మందికి లబ్ధి పొందారు.

# రాజేష్ పైలట్‌పై నేను వేసిన ప్రశ్నలకు కాంగ్రెస్ స్పందించట్లేదు



జైపూర్: రాజస్థాన్ మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్ తండ్రి రాజేష్ పైలట్ పై తాను వేసిన ప్రశ్నలకు కాంగ్రెస్ స్పందించట్లేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇవాళ భిల్వారాలో జరిగిన బహిరంగ ర్యాలీని ఉద్దేశించి ప్రధాని మోదీ మాట్లాడుతూ.. రాజేష్ పైలట్ ని కాంగ్రెస్ పార్టీ ఉపయోగించుకొని తరువాత పాలల్లో ఈగలా పక్కన పెట్టిందని ప్రధాని ఇటీవల ఆరోపించారు. పార్టీ కి వ్యతిరేకంగా మాట్లాడారన్న కోపంతో తండ్రిపై శిక్ష విధించగా.. ఇప్పుడు సచిన్ పైలట్ కి కూడా అదే శిక్ష విధిస్తున్నారని.. కాంగ్రెస్ పార్టీ విధానాలను విమర్శించిన వారందరికీ ఇలాగే చేస్తారా అని ప్రశ్నించారు. తన ప్రశ్నలపై కాంగ్రెస్ సమాధానం చెప్పకుండా తప్పించుకుంటోందని విమర్శించారు. కాంగ్రెస్ ఆడుతున్న నాటకంలో సచిన్ పైలట్ బలిపశువు అవుతారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ''నిన్నటి నుంచి కాంగ్రెస్ రాజకుటుంబం నన్నే విమర్శిస్తోంది. రాజేష్ పైలట్‌ను ఎప్పుడూ అవమానించలేదని కాంగ్రెస్ అవాస్తవాలు మాట్లాడుతోంది. కానీ నేను లేవనెత్తిన ప్రశ్నకు పార్టీ నేతలు సమాధానం ఇవ్వడం లేదు. ఒక గుర్జర్ కుమారుడు(సచిన్ పైలట్) రాజకీయాల్లో తన మార్క్ చాటడానికి కష్టపడుతున్నారు. కాంగ్రెస్ కు తన జీవితాన్నిచ్చారు. ఆయన్ని ఉపయోగించుకున్న తరువాత కాంగ్రెస్ రాజకుటుంబం పాలలో ఈగలా మారుస్తుంది. ఆ పార్టీ నేతలు దివంగత రాజేష్ పైలట్‌తో కూడా అదే చేశారు. ఆయన కొడుకుతో కూడా అదే చేస్తున్నారు. రాజేష్ పైలట్ ప్రశ్నించడంతో ఆయన వైఖరి నచ్చక పక్కనపెట్టి.. ఇప్పుడు కుమారుడిపై కోపం తీర్చుకుంటున్నారు. మీకు కాంగ్రెస్ చరిత్ర తెలుసు. ఢిల్లీ హైకమాండ్ కారణంగా పార్టీలోని తప్పులకు వ్యతిరేకంగా స్వరం పెంచడానికి ఎవరు ప్రయత్నించినా రాజకీయంగా నష్టపోతారు. (మిగతా 2లో..)



## ఒకే ట్రాక్‌పై మూడు రైళ్లు.. తప్పిన ప్రమాదం


ఒడిశా : ఒడిశాలో మరో ఘోర రైలు ప్రమాదం త్రుటిలో తప్పింది. ఒకే ట్రాక్‌పైకి ఒక్కసారిగా మూడు రైళ్లు దూసుకొచ్చాయి. అదృష్టవశాత్తు ఏ ప్రమాదం జరగలేదు. అయితే రైల్వే సిగలింగ్ వ్యవస్థలో లోపం వల్ల ఈ ఘటన జరిగినట్లు అనుమానిస్తున్నారు. అసలేం జరిగిందంటే.. సుందర్‌గఢ్ జిల్లాలోని రవుర్కెలా రైల్వే స్టేషన్ సమీపంలో బుధవారం రోజున వందేభారత్ ఎక్స్‌ప్రెస్ తో సహా రెండు ప్యాసింజర్ రైళ్లు ఒకే ట్రాక్‌పైకి వచ్చాయి. సంబల్‌పూర్–రవుర్కెలా మెము రైలు, రవుర్కెలా–ఝార్సుగూడ పాసింజర్ రైలు 100 మీటర్ల దూరంలో ఒకే లైన్లో ఎదురెదురుగా వచ్చాయి. మూడో రైలు పూరీ–రవుర్కెలా వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఇదే ట్రాక్‌పై ప్రయాణిస్తోంది. అయితే గుర్తించిన మెము–పాసింజరు రైళ్ల సిబ్బంది వంద మీటర్ల దూరంలో రైళ్లను నిలపడంతో పెను ప్రమాదం తప్పింది. రవుర్కెలా రైల్వే స్టేషనుకు కేవలం 200 మీటర్ల దూరంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

# సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న టీమిండియా క్రికెటర్లు



విశాఖపట్నం: భారత్–ఆస్ట్రేలియా మధ్య టీ20 సిరీస్ జరుగనుంది. తొలి మ్యాచ్‌లో విశాఖపట్నం ఈ రోజు సాయంత్రం ఏడు గంటలకు ప్రారంభమవుతుంది. టీమిండియా ఆటగాళ్లు ఇవాళ ఉదయం సింహాచలం సింహాద్రి అప్పన్నను దర్శించుకున్నారు. వాషింగ్టన్ సుందర్, తిలక్ వర్మలతో సహా టీమిండియా బృందం సింహాచలం దేవాలయంలో శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా క్రికెటర్లను వేదపండితులు, ఆలయ అర్చకులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌లో టీమిండియా ఓడిపోవడంతో ఈ సిరీస్‌లో ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తోంది. విశాఖపట్నం స్టేడియాన్ని ఈ మ్యాచ్ కోసం సర్వం సిద్ధం చేశారు. టీమిండియాకు సూర్య కెప్టెన్‌గా వ్యవహరిస్తుండగా ఆసీస్‌కు మాథ్యూ వేడ్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు.

## జమ్ము కాశ్మీర్ ఎన్‌కౌంటర్‌లో పాకిస్తాన్ ఉగ్రవాది మృతి



శ్రీనగర్ : జమ్ము కాశ్మీర్‌లోని రాజౌరీ జిల్లాలో గత 24 గంటలుగా కొనసాగుతున్న ఎన్‌కౌంటర్‌లో గురువారం పాకిస్తాన్ కీలక ఉగ్రవాది మరణించాడు. మృతుడు అత్యున్నత శిక్షణ పొందిన లష్కరే తొయిబా (ఎల్ఇటి) ఉగ్రవాది, పేలుడు పదార్థాల తయారీలో నిపుణుడైన క్వారీగా గుర్తించినట్లు అధికారులు తెలిపారు. కలాకోట్‌లోని బాజీ మాల్ వద్ద ఎన్‌కౌంటర్ ప్రదేశంలో భద్రతా దళాలు ఓ ఉగ్రవాది మృతదేహాన్ని గుర్తించినట్లు రక్షణ దళాలు తెలిపాయి. గురువారం ఉదయం కూడా శానిటైజేషన్ తిరిగి ప్రారంభమైందని పేర్కొన్నాయి. పాకిస్థాన్‌కు చెందిన క్వారీ.. పాక్ – ఆఫ్ఘన్ సరిహద్దుల్లో శిక్షణ పొందాడని, లష్కరే తోయిబాలో టాప్ ర్యాంకు కలిగిన నేతని జమ్ము డిఫెన్స్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (పిఆర్‌ఒ)తెలిపారు. గత ఏడాది కాలంగా తన బృందంతో కలిసి రాజౌరీ– పూంచ్‌లో ఉగ్ర కార్యకలాపాలు నిర్వహిస్తున్నాడని, డాంగ్రీ, కాండీ దాడుల వెనుక సూత్రధారి అని పేర్కొన్నారు. (మిగతా 2లో..)

## రాహుల్ గాంధీ 'పనౌటి' వ్యాఖ్యలపై ఈసీ నోటీసులు..



ఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి కేంద్ర ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ప్రధాని మోదీని ఉద్దేశించి 'పనౌటి', 'పిక్ పాకెట్' వ్యాఖ్యలు చేశారు. బీజేపీ నేతలపై ఫిర్యాదు మేరకు ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసింది. ఈ వ్యాఖ్యల వ్యవహారంలో నవంబర్ 25వ తేదీలోగా సమాధానం చెప్పాలని కోరింది. వివరాల్లోకి వెళితే.. ఇటీవల రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రస్తావించారు. 'మన కుర్రాళ్లు అద్భుతంగా ప్రపంచకప్‌ను దాదాపు గెలిచారు కానీ ఓటమిపాలయ్యారు. అయితే, అక్కడికి వచ్చిన ఓ అపశకునం వల్లే ఓడిపోయారంటూ ప్రధానిని ఉద్దేశించి రాహుల్ వ్యాఖ్యనించారు.

## రూ. 100 కోట్ల స్కామ్‌లో నటుడు ప్రకాశ్ రాజ్‌కు ఈడీ సమన్లు




హైదరాబాద్: టాలీవుడ్ నటుడు ప్రకాష్ రాజ్‌కు ఈడీ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) నోటీసులు జారీ చేసింది. ప్రణవ్ జ్యువెలర్స్‌కు సంబంధించిన 100 కోట్ల రూపాయిల మనీలాండరింగ్ కేసులో ఈ నోటీసులు ఇస్తున్నట్లు ఈడీ అధికారులు తెలిపారు. తమిళనాడులోని తిరుచునాపల్లికి చెందిన ప్రణవ్ జువెలర్స్‌కి (మిగతా 2లో..)

SNEHA MACS
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో–ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
SNEHA CLUB
(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)
SNEHA GROUP OF ORGANISATIONS 23 YEARS CELEBRATIONS

BENEFITS
- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above

SPS
సంవత్సరానికి11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55.000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/- *షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604
ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

# రాజేష్ పైలట్‌పై నేను వేసిన ప్రశ్నలకు కాంగ్రెస్ స్పందించట్లేదు

(మొదటి పేజీ తరువాయి)

రాజేష్ పైలట్ ఒక్కసారి మాత్రమే కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మాట్లాడారు. అది కూడా ఆ పార్టీ మంచి కోరి చేసిందే. కానీ పార్టీ ఇప్పటి వరకు సచిన్ పైలట్‌ను శిక్షిస్తోంది. తండ్రి మీద కోపంతో సచిన్ పైలట్ పట్ల ద్వేషపూరిత భావనతో ఉంది" ప్రధాని విమర్శించారు. రాష్ట్రంలోని 200 అసెంబ్లీ స్థానాల్లో 30–35 స్థానాల్లో ఫలితాలను ప్రభావితం చేసే గుర్జర్ కమ్యూనిటీకి చెందిన పైలట్లు ఎన్నికల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు.

పచ్చి అబద్ధాలు..

రాజేష్ పైలట్, సచిన్ పైలట్ పై ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు పచ్చి అబద్ధాలని కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేరా మండిపడ్డారు. దివంగత మాజీ ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల స్ఫూర్తితో రాజేష్ పైలట్ భారత వైమానిక దళాన్ని వదిలి రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. ప్రధాని వ్యాఖ్యలపై స్పందించిన సచిన్ పైలట్.. తన తండ్రి జీవితమంతా కాంగ్రెస్ వాదిగా ఉన్నారన్నారు. ప్రధాని వ్యాఖ్యలు వాస్తవానికి దూరంగా ఉన్నాయని.. ఎన్నికల్లో ప్రజల దృష్టి మరల్చేందుకే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీని ప్రధానమంత్రిగా ప్రకటించడంపై రాజేష్ పైలట్ అప్పట్లో అభ్యంతరం వ్యక్తం చేశారు. 1996లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి సీతారాం కేస్రీపై పోటీ చేసిన ఇద్దరు నేతలలో ఆయన కూడా ఒకరు. రాజేష్ పైలట్ 2000లో మరణించగా ఆయన కుమారుడు సచిన్ పైలట్ 2004లో రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2020లో రాజస్థాన్ కాంగ్రెస్ సర్కార్‌లో రాజకీయ సంక్షోభం వచ్చింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో సచిన్ పైలట్, సీఎం అశోక్ గెహ్లాట్ మధ్య వైరం పెరిగిన పార్టీ అధిష్టానం చొరవతో సద్దుమణిగింది.

## దేశమ్మ గుడి మాజీ చైర్మన్ బాబు రెడ్డి సతీమణికు నివాళులర్పించిన రోజా సోదరులు




నగరి ప్రజాపాలన ప్రతినిధిదేశమ్మ గుడి మాజీ చైర్మన్ బాబు రెడ్డి సతీమణి ఆకస్మికంగా మరణించడంతో బాబు రెడ్డి సతీమణి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించిన రాష్ట్ర పర్యాటక మరియు క్రీడా శాఖ మంత్రి రోజా సోదరులు వై కుమార్ స్వామి రెడ్డి మరియు వై రాంప్రసాద్ రెడ్డి .డ సతీమణి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించిన రాష్ట్ర పర్యాటక మరియు క్రీడా శాఖ మంత్రి రోజా సోదరులు వై కుమార్ స్వామి మరియు వై రాంప్రసాద్ రెడ్డి.

## సంక్షేమ పథకాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం: వైయస్సార్సీపి వాణిజ్య విభాగం అధ్యక్షులు




రాజంపేట:ప్రజాపాలన ప్రతినిధి సెంక్షేమ పథకాల అభివృద్దే వైయస్సార్సీపి ప్రభుత్వ లక్ష్యమని వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు, కౌన్సిలర్ సనిశెట్టి నవీన్ కుమార్, జేసిఎస్ చైర్మన్ వద్దే రమణ, మున్సిపల్ కోఆప్షన్ ఫరూక్ అన్నారు. గురువారం అమ్మవారి శాల సమీపంలో ఉన్నటువంటి సచివాలయం– 2 లో వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందజేశారు అన్నారు. నవరత్నాల ద్వారా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరింది అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గాంధీ కూడలి వద్ద వైఎస్ఆర్సిపి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మహిళా కార్యదర్శి సురేఖ, అశోక్, అంజి నాటకాల రామకృష్ణ, రాజేష్, అవినాష్, మురళి, నాని, ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.



**విశాఖ: ఫిషింగ్ హార్బర్ అగ్ని ప్రమాదంలో దెబ్బతిన్న ఫిషింగ్ బోట్ల యజమానులకు పరిహారం పంపిణీ.. 49 బోట్లకు రూ.7.11 కోట్ల ప్రత్యేక ఆర్థిక సహాయం ప్రకటించిన ప్రభుత్వం.. మత్స్యకారులకు పరిహారం పంపిణీ చేసిన మంత్రులు సీదిరి అప్పలరాజు, అమర్నాథ్, పాల్గొన్న వైవీ సుబ్బారెడ్డి, మోపిదేవి వెంకట రమణ, ఎంపీలు, ఎమ్మెల్యేలు.**

# బాబు షూరిటీ.. భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమం



బాపట్ల జిల్లా ప్రజపాలన నవంబర్ 23: జాతీయ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ఆదేశాల మేరకు లిబాబు షూరిటీ.. భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమం ను నేడు కర్లపాలెం మండలం గణపవరం గ్రామంలో జనసేన పార్టీ సైనికులు, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి వెళ్లి తెలుగుదేశం పార్టీ విధి విధానాలు ప్రజలకు వివరిస్తూ భవిష్యత్ కు గ్యారంటీ పత్రాలలో వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి ఉమ్మడి మినీ మేనిఫెస్టో పథకాలు గురించి వివరించిన జనసేన పార్టీ కోఆర్డినేటర్ వెంకట శివ న్నారాయణ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు జనసేన పార్టీ నాయకులు ఈ కార్యక్రమం లో నక్కల వెంకట స్వామి, ఏపూరి భూపతి రావు, గొట్టిపాటి శ్రీకృష్ణ, ఇమాడబతున్ని వెంకయ్య నాయుడు, నక్కల అయ్యప్ప , ఇనగంటి సునీత తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం

**మహిళా చైతన్య రథయాత్ర గోపాలపురం**



గోకవరం ప్రజా పాలన నవంబర్ 24 మండలం గోపాలపురం గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ మహాశక్తి చైతన్య రథయాత్ర రాష్ట్ర తెదేపా ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో గోకవరం మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కోన శివ నాయుడు ఆధ్వర్యంలో మాజీ జడ్పిటిసి సభ్యులు డాక్టర్ పాలూరి బోసు బాబు నిర్వహించిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మహాశక్తి కార్యక్రమంలో భాగంగా గ్రామంలో మహిళలతో కలసి ప్రతి ఇంటింటికీ తిరుగుతూ మహాశక్తి పథకాలను విరించడం జరిగింది. ఈసందర్భంగా డాక్టర్ బోస్ మాట్లాడుతూ మహిళా సాధికారతలో భాగంగా ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడపడుచులకు 59 ఏండ్లు వచ్చేవరకు నెలకు 1500 రూ లు వారి ఖాతాలో జమ చెయ్యడానికి సంసిద్ధం తెలిపారు. జగన్ రెడ్డి అధికారంలోకి రాకముందు అమ్మఒడి ఇద్దరు పిల్లలకు ఇస్తానని ఆ తరువాత మాట మార్చి ఒక్కరికి ఇచ్చినట్టు కాకుండా ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పేరుతో ప్రతి ఏటా బిడ్డకు 15000 చొప్పున సదరు తల్లి ఖాతాలోకి వెయ్యడం జరుగుతుందన్నారు. అలాగే మహిళల మరింత భారంగా మారిన గ్యాస్ బండ ఖర్చు తగ్గించడానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా మహిళల ఆర్థిక సామాజిక పురోభివృద్ధికి వారి రక్షణకు తెదేపా కట్టుబడి ఉందన్నారు. మహిళల్ని మహాశక్తిగా రూపొందించి సమాజ అభివృద్ధికి వారి తోడ్పాటు పూర్తిగా అందేలా చూస్తుందని రాష్ట్రంలో మహిళలపై దాడులు ఆగాలన్న మహిళలు ఆర్థికంగా సామాజికంగా పురోభివృద్ధి సాధించాలన్న తెదేపా అధికారంలోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దారా రామకృష్ణ, తుట్ట వెంకటపతి, ఓసెట్టి అరవకొండ, కోట సత్యవతి, పోలినాటి ధర్మానందకుమారి, నకిరెడ్డి సూర్యవతి,గుమ్మల్లఅనంతలక్ష్మి,, రాపాక లక్ష్మి, గెద్దాడ సత్యవేణి, గొల్లపల్లి శ్రీదేవి, చెక్క మరియా, గుండుపల్లి సుజాత, తిప్పన సత్యవతి, గొల్లవిల్లి వరలక్ష్మీ, కడారి లక్ష్మి, అధిక సంఖ్యలో మహిళా తదితరులు పాల్గొన్నారు

## ఏరియా వైద్యశాలలో బాలింతలకు పండ్లు, రొట్టెలు పంపిణీ




బాపట్ల జిల్లా ప్రజపాలన నవంబర్ 23: స్థానిక బాపట్ల ఏరియా వైద్యశాలలో జై ఆంధ్ర సమాచార హక్కుసంఘం పటేల్ నగర్ 1వ లైన్ ఆధ్వర్యంలో బాలింతలకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. సంఘం అధ్యక్షురాలు పగడం శ్యామల రెడ్డి మాట్లాడుతూ పేదలకు, పేద విద్యార్థులకు ముందు ముందు ఎన్నో కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోబి. సుకన్య కార్యదర్శి, పి. సాయి కృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి,సభ్యులు:ఎస్. లక్ష్మి, యేసు మన్నెమ్మ, బి. నరేష్ డిస్టిక్ పబ్లిసిటీ సెక్రెటరీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జగన్ తోనే పేదలకు న్యాయం: సర్పంచ్ వేల్పుల పద్మకుమారి



పెనుగంచిప్రోలు నవంబర్ 23 ప్రజాపాలన ప్రతినిధిపె నుగంచిప్రోలు, 1వ సచివాలయం నందు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం పెనుగంచిప్రోలు మేజర్ గ్రామపం చాయతీ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి అధ్యక్షతన మండల పరిషత్ అధ్యక్షులు మార్కపుడి గాంధీ . రా ష్ట్ర వైఎస్ఆర్సిపి నాయకులు వేల్పుల రవికుమార్ మండల పార్టీ అధ్యక్షులు కనకపుడి భాస్కరరావు మండల జే సి ఎస్ కన్వీనర్ కన్నమాల శామ్యూల్ మహిళా సమైక్య అధ్యక్షురాలు కాకాని పద్మ కార్యక్ర మాన్ని ప్రారంభించారుఈ సందర్భంగా సర్పంచ్ మా ట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవాడి మోములో చిరు నవ్వు ఇలానే కొనసాగాలంటే మరలా వైయస్ జగన్మో హన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సి ఉందన్నారు. నాలు గున్నరెళ్ల సంక్షేమ పాలనలో పార్టీలకతీతంగా ప్రతి ఒ క్కరికి సంక్షేమం అందించిన ఘనత మన జగన్మోహన్ రెడ్డి గారికి మాత్రమే దక్కుతుందన్నారు. నేడు జగ్గ య్యపేటలో నియోజకవర్గం లో మన ఉదయభాను గారి ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి జరుగుతుందని అభివృద్ధి కార్యక్రమాలు కేవలం మన భాను సార ధ్యంలో మాత్రమే జరుగుతున్నాయని అది ప్రజలంద రూ గమనించాలని కోరారు. మరొకసారి ఇలాంటి సం క్షేమం అభివృద్ధి జరగాలంటే అక్కడ జగన్మోహన్ రెడ్డి గారు, ఇక్కడ ఉదయభానుని ప్రజలందరూ గెలిపిం చాలని కోరారుఈ కార్యక్రమంలో. పంచాయతీ కార్య దర్శి జి శ్యామ్ బాబు ,యువజననాయకులుగి0 జు పల్లి మధు , సచివాలయ సిబ్బంది వాలంటీర్లు గ్రామ ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదిత రు లు పాల్గొన్నారు

## డీప్‌ఫేక్ వల్ల ఉత్పన్నమయ్యే సమస్యలపై చర్చించిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్



హైదరాబాద్,ప్రజాపాలన ప్రతినిధి: ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యం మరియు సామాజిక సంస్థలకు డీప్‌ఫేక్ తీవ్రమైన తీ ప్రమైన ముప్పుగా పరిణమించింది . ఈ సవాలును సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా డీప్‌ఫేక్ అంశాలను ప్రచారం చేయడం తీవ్రతరం చేసింది. ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఎప్పటికప్పుడు సోషల్ మీడియా మధ్యవర్తులు తగిన శ్రద్ధ వహించాలని మరియు డీప్‌ఫేక్‌పై వేగవంతమైన చర్య తీసుకోవాలని సూచించింది. డీప్‌ఫేక్‌ను అరికట్టే అంశంపై విద్యాసంస్థలు, పరిశ్రమ సంస్థలు మరియు సోషల్ మీడియా కంపెనీల (ఫేస్‌బుక్, (గతంలో ట్విట్టర్), WhatsApp, టెలిగ్రామ్, కూ, స్నాప్‌చాట్ మొదలైనవి) ప్రతినిధులతో గౌరవ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ సంభాషించారు. డీప్‌ఫేక్‌పై స్పందించేందుకు ప్రభుత్వం, విద్యాసంస్థలు, సోషల్ మీడియా కంపెనీలు మరియు నాస్కామ్ సంయుక్తంగా కృషి చేయాలని చర్చ సందర్భంగా అంగీకరించారు. తదుపరి 10 రోజులలో, కింది 4 స్తంభాలపై చర్య తీసుకోగల అంశాలను గుర్తించడానికి అంగీకరించడం జరిగింది :

డిటెక్షన్: డీప్‌ఫేక్ కంటెంట్ ను పోస్ట్ చేయడానికి ముందు,మరియు తర్వాత గుర్తించాలినివారణ: డీప్‌ఫేక్ కంటెంట్ యొక్క ప్రచారాన్ని నిరోధించడానికి సమర్థవంతమైన యంత్రాంగం ఉండాలిరిపోర్టింగ్: సమర్థవంతమైన మరియు వేగవంతమైన రిపోర్టింగ్ మరియు ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం అందుబాటులో ఉండాలిఅవగాహన: డీప్‌ఫేక్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి డీప్‌ఫేక్ ముప్పును అరికట్టడానికి అవసరమైన నిబంధనలను అంచనా వేయడానికి మరియు ముసాయిదా ప్రణాళికను రచించడానికి MeitY ఒక కసరత్తును ప్రారంభిస్తుంది. ఈ ప్రయోజనం కోసం, MeitY MyGov పోర్టల్‌లో ప్రజల నుండి అభిప్రాయాలను ఆహ్వానిస్తుంది. 4- అంశాలు ప్రణాళికను ఖరారు చేయడానికి సంబంధిత వాటాదారులతో తదుపరి సమావేశం డిసెంబర్ మొదటి వారంలో నిర్వహించబడుతుంది . టెక్నాలజీని ఉపయోగించుకోవడం మరియు ప్రజలకు అవగాహన పెంపొందించడం ద్వారా డీప్‌ఫేక్ ద్వారా పెరుగుతున్న ముప్పును ఎదుర్కోవడానికి భారత ప్రభుత్వం కట్టుబడి ఉంది.

## రూ. 100 కోట్ల స్కామ్‌లో నటుడు ప్రకాశ్ రాజ్‌కు ఈడీ సమన్లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రకాష్ బ్రాండ్ అంబాసిడర్ ఉన్న విషయం తెలిసిందే. ఈ కేసులో 100 కోట్ల స్కామ్ జరగడంతో ప్రకాష్‌ను విచారించాల్సి ఉందని.. అందుకే నోటీసులు ఇస్తున్నట్లు ఈడీ పేర్కొంది. ప్రణవ్ జ్యువెలర్స్ నుంచి ఆయన అందుకున్న చెల్లింపుల వివరాలను పొందడానికే ఈ సమన్లు అందజేయడం జరిగింది. ఈ ప్రకటనకు గాను నటుడు ప్రకాష్‌కు సంస్థ గట్టిగానే ముట్టజెప్పిందని ప్రచారం జరుగుతోంది. అయితే.. కేంద్రంలోని మోదీ సర్కార్‌కు వ్యతిరేకంగా ట్వీట్లు చేయడం, మీడియా మీట్‌లు పెట్టి ప్రకాష్ రాజ్ మాట్లాడుతున్నారు. ఇలా ప్రశ్నించినందుకే నోటీసులు ఇచ్చారనే ఆరోపణలు లేకపోలేదు.

అసలేం జరిగింది..?

ప్రణవ్ జ్యువెలర్స్ సంస్థ పోంజీ స్కీమ్ ద్వారా అధిక లాభాలు చూపి వంద కోట్లు వసూలు చేసింది. అనంతరం ప్రణవ్ జ్యువెలర్స్ బోర్డు తిప్పేసింది. దీంతో సంస్థ యజామాని మదన్‌పై పలు కేసులు నమోదయ్యాయి. అంతేకాదు.. లుక్ అవుట్ నోటీసులు జారీ చేయడం జరిగింది. ఇప్పటికే ఈ కేసులో చెన్నై, పుదుచ్చేరిలోని సంస్థలకు సంబంధించిన బ్రాంచ్‌లు, యజమానులపై నవంబర్–20న ఈడీ సోదాలు చేసింది. ఈ క్రమంలోనే జువెలరీ సంస్థ నుంచి లెక్కల్లో చూపని రూ.23.70 లక్షలు నగదు, పలు బంగారు ఆభరణాలను ఈడీ స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించింది. దీంతో పాటు వంద కోట్ల మేర మోసం జరిగిందని ఈడీ అధికారులు గుర్తించారు. సోదాల తర్వాత మదన్ అజ్ఞాతంలో ఉన్నాడు. అయితే ప్రకాష్ రాజ్ విచారణకు ఎప్పుడు వెళ్తారు..? విచారణలో ఆయన ఏం చెప్పబోతున్నారనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## రాహుల్ గాంధీ 'పనౌటి' వ్యాఖ్యలపై ఈసీ నోటీసులు..

(మొదటి పేజీ తరువాయి)

అలాగే, జేబుదొంగల కథను చెప్పారు. ముగ్గురు వ్యక్తులు పిక్ పాకెట్ కోసం వస్తారు. ఓ జేబుదొంగ దృష్టి మరల్చడానికి ప్రయత్నిస్తాడు. రెండోవాడు వెనుక నుంచి జేబును కత్తిరిస్తాడు. మూడోవాడు చూస్తూ ఉండి దాడికి సిద్ధంగా ఉంటాడు' అని వ్యాఖ్యానించారు.'జేబు దొంగల దృష్టి మళ్లించే వ్యక్తి ప్రధాని మోదీ అని.. జేబులు కొట్టేవాడు అదానీ అని.. మూడో జేబుదొంగ అమిత్ షా' అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ చేసిన అవమానకరమైన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు ఈసీకి ఫిర్యాదు చేశారు. నైతిక ప్రమాణాలను ఉల్లంఘిస్తున్నందున వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల చట్టాలు, మోడల్ ప్రవర్తనా నియమావళికి సంబంధించిన మార్గదర్శకాలతోపాటు విలువలకు గౌరవం లేదని విమర్శించారు.

## జమ్ము కాశ్మీర్ ఎన్‌కౌంటర్‌లో పాకిస్తాన్ కీలక ఉగ్రవాది మృతి

(మొదటి పేజీ తరువాయి)

గుహల్లో నక్కి ఉగ్రకార్యకలాపాలు నిర్వహించడంలో నిపుణుడని, శిక్షణ పొందిన స్నైపర్ కూడా అని పేర్కొన్నారు. రాజౌరీలో బుధవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు సైనికులు మరణించిన సంగతి తెలిసిందే. గత ఆదివారం నుండి కలాకోట్‌లోని అడవుల్లో భద్రతా బలగాలు గాలిస్తున్నాయని ఆర్మీ బుధవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఉగ్రవాదుల కదలికలపై నిర్దిష్ట నిఘాతో ఈ ఆపరేషన్ ప్రారంభించినట్లు పేర్కొంది. బుధవారం ఉదయం ఉగ్రవాదులను గుర్తించామని, వారితో భీకర కాల్పులు జరిగాయని చెప్పారు.

## పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ జీడిపప్పు దినోత్సవ వేడుకలు



వేటపాలెం, నవంబర్ 23, ప్రజాపాలన : ప్రపంచ వ్యాప్తంగా పరిశ్రమలలో వస్తున్న మార్పులు, నవీకరణలో భాగంగా, జీడిపప్పును జీడి గింజనుండి వేరుచేసి, అందులో ఉన్న పప్పును వెలికి తీసి, నాణ్యమైనరీతిలో పొరను తొలగించి, వినియోగదారులకు అవసరమైన విధంగా తయారు చేసి, నాణ్యతకలిగిన జీడిపప్పును, వారికి అందించుటలో వేటపాలెం జీడిపప్పు ప్రముఖస్థానంలో నిలిచింది. అటువంటి వేటపాలెం లోని ఉన్న అతిపురాతనమైన జీడిపప్పు పరిశ్రమలలో పనిచేస్తున్న మహిళా కార్మికులను, జాతీయ జీడిపప్పుదినోత్సవం సందర్భంగా, పట్టభద్రు ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ప్రజలు తినే జీడిపప్పు నాణ్యత కలిగి, రుచిగా ఉండటానికి కార్మికుల పాత్ర ప్రధానమైనదని, అందుకనుగుణంగా జాతీయ జీడిపప్పు దినోత్సవం సందర్భంగా,అందులో భాగంగానే జీడిపప్పు ఉత్పత్తి ప్రక్రియలో, కార్మి కుల ప్రాధాన్యతను పురస్కరించుకొని, వారిని సత్కరించామని, జీడిపప్పు ఉత్పత్తిదారులు, పట్టభద్రుల సంఘం అధ్యక్షులైన ప్రత్తి వెంకట సుబ్బా రావు ప్రత్తి వెంకట సుబ్బారావు తెలిపారు. అదేవిధంగా శాస్త్ర సాంకేతిక విషయాలు అభివృద్ధి చెందినందువలన, జీడిపప్పు యొక్క విశిష్టత పై ప్రజలందరికి అవ గాహన కలిగించి, దానిలోని పోషకాల విశిష్టత, అనగా క్యాన్సర్ నివారణ, మంచి కొలెస్ట్రాల్ పెరుగుదలకు, బ్లడ్ ప్రెజర్ తగ్గుదలకు జీడిపప్పు ఎంతో మేలని తెలియజేశారు. కార్యక్రమంలో ఉత్పత్తిదారులు చంద్రశేఖర్, సుధాకర్, సభ్యులు రావి మస్తాన్ రెడ్డి, పూల శ్రీనివాసరావు, శేఖర్, పెంచలయ్య, శ్రీను, లలిత, వెంకటరత్నం, పుష్ప, అంకయ్య, కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్లకు వైసిపి ప్రభుత్వ సహకారం ప్రశంసనీయం: వైసిపి క్రిస్టియన్ మైనార్టీ విభాగ రాష్ట్ర అధ్యక్షులు మేడిద జాన్సన్




చీరాల, నవంబర్ 23, ప్రజాపాలన : పాస్టర్లకు వైసిపి ప్రభుత్వ సహకారం ప్రశంసనీయమని, పాస్టర్లకు వైసిపి అండ ఎప్పుడూ ఉంటుందని, వైఎస్సార్ సిపి క్రిస్టియన్ మైనార్టీ విభాగ రాష్ట్ర అధ్యక్షులు మేడిద జాన్సన్ అన్నారు.చీరాల ఎన్.ఆర్ అండ్ పీఎం హైస్కూల్ ఆవరణలోని ఓపె న్ ఎయిర్ థియేటర్లో, ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, చీరాల వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ కరణంవెంకటేష్ ల ఆధ్వర్యంలో, వైసిపి క్రిస్టియన్ మైనారిటీ బాపట్ల రీజినల్ చైర్మన్ పట్టెం డేవిడ్ మనోహర్ అధ్యక్షతన, ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ పాస్టర్ బిషప్ కౌన్సిల్ కార్యవర్గ రీజనల్, చీరాల నియోజకవర్గ పాస్టర్ల ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వైఎస్సార్ సిపి క్రిస్టియన్ మైనార్టీ విభాగ రాష్ట్ర అధ్యక్షులు మేడిద జాన్సన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకొని, నియా మక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనారిటీ విభాగం ప్రెసిడెంట్ మేడిద జాన్సన్ మాట్లాడుతూ, దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా, పాస్టర్లకు ప్రభుత్వం తరుపున సహా యసహకారాలు అందిస్తున్నారని, గౌరవవేతనం చాలా చక్కటి పథకమని అన్నారు.పాస్టర్ల రక్షణ కొరకు త్వరలో పోలీస్ డిపార్ట్ మెంట్ నుండి, కొత్త యాప్ తయారు చేస్తున్నారని, వైఎస్ఆర్సిపి ఎప్పుడు పాస్టర్లకు అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండి డాక్టర్ తాడివలస దేవరాజు, రూపసుమ దాసరి, అడపా నాగమోహన్, రాజేష్, పరిశుద్ధ బాబు, వర్ల ఆదాం, పాల్ రమేష్, జోనాథన్, రీజనల్, స్థానిక పాస్టర్లు, సంఘ కాపరులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే బలరామ్



చీరాల, నవంబర్ 23, ప్రజాపాలన : చీరాలమండలం రామకృష్ణాపురం లోని బొడ్డురాయివద్ద, గోలి దుర్గ తనయుడు, గోలి మురళీ సిద్ధాంతి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి, చీరాల ఎమ్మెల్యే బలరామ్ హాజరైయ్యారు. కార్యక్రమంలో జేసీఎస్ పట్టణ ఇన్చార్జ్ దాసరి రామకృష్ణ, మున్సి పల్ కౌన్సిలర్లు దాసరి శారద, కీర్తి వెంకట్రావు, కంపా అరుణ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# జనసేన నాయకుడు ఆర్.కె రాజీనామా



గుడివాడ : గుడివాడ జనసేన పార్టీకి బిగ్ షాక్ తగిలింది, ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్త ప్రతి కార్యక్రమానికి జనసేన పవన్కాల్యాణ్ స్ఫూర్తితో చేస్తున్న మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) జనసేన పార్టీ సభ్యతానికి రాజీనామా చేశారు. గురువారం స్థానిక కిన్నెర కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న జనసేన కార్యాలయంలో తన అనుచరులతో కలసి ఆర్.కె మాట్లాడుతూ సామాన్య యువకుడుగా ఉన్న తాను ప్రజారాజ్యంలో క్రియాశీలకంగా పనిచేశాన్నన్నారు. చిరంజీవి పార్టీని కాంగ్రెస్లో విలీనం చేయడంతో అప్పటి నుండి రాజకీయాలకు దూరంగా సేవా కార్యక్రమాలకే పరిమితమయ్యాన్ననారు. తరువాత పవన్ పిలుపుతో తిరిగి జనసేన పార్టీలో చేరానన్నారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన నేను చేసిన పోరాటాలు ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. 10సం॥లుగా పవన్ పేరు జపిస్తు జనసేన జెండా భుజాలపై మోస్తూ, యువతతో కలిసి పార్టీ పేరు మీద వేలాది సేవా కార్యక్రమాలు నిర్వహించాన్నారు. కరోనా సమయంలో అనాథ శవాలకు అంత్యక్రియలతో మొదలకుని, నిత్యం రోడ్లపై ఉండి ప్రజాసేవలో సైనికుల మాదిరి గర్వంగా భాగస్వామ్యం అయ్యామన్నారు. గుడివాడ, కృష్ణాజిల్లా జనసేన నేతలు కనీసం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గుడివాడలో జనసేన నేతలు గ్రూపులుగా విడిపోయి వ్యక్తిగత ప్రయోజనాలకు ప్రాధాన్యమిస్తురన్నారు. జిల్లా, స్థానిక నేతల వ్యవహార శైలి నచ్చక పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాట్లు తెలిపారు. అయనతో పాటు అయ్యప్ప, చరణ్. తదితరులు పార్టీకి రాజీనామా చేశారు.

## ఉత్తమ సేవాలను అందించే సూపర్డెంట్ ఇందిరదేవి మర్నీని పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవాలి: ఏరియా అసుప్రతి అభివృద్ధి కమిటి చైర్మన్ నారాయణరెడ్డి



గుడివాడ : వైద్యవృత్తిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ కరోనా సమయంలో ఎంతో మందికి ప్రాణదానిం చేసిన అన్నే నరసింహారావు ప్రభుత్వ ఏరియా అసుపత్రి సూపర్డెంట్ ఇందిరదేవి మరీన్ని పుట్టిన రోజులు జరుపుకోవలని అసుప్రతి అభివృద్ధి కమిటి చైర్మన్ ఎంవి నారాయణరెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఏరియా అసుపత్రిలో వైద్యులు, వైద్య సిబ్బంది, అభివృద్ధి కమిటిల అధ్వర్యంలో సూపర్డెంట్ ఎస్.ఇందిరదేవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పులవురు అమెను పూలమాలు, దుశ్వాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు షేక్ బాజీ, షేక్ సయ్యద్, గుమ్మడి నాగేంద్ర, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్టేడియంలో క్రీడలకు ద్రోహం చేసి, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించడం దారుణం: మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు పంతగాని



గుడివాడ : ఎన్టిఆర్ ఇండోర్ స్టేడియం ఎదురుగా ఉన్న చిన్న పిల్లల అడుకునే పార్కును వ్యాపారపరం చేయడం, క్రీడా పోటిలు నిర్వహించకుండా చేస్తున్న కమిటిపై చర్యలు తీసుకోవలని వివిరావ్ మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు పంతగాని సురేష్ డిమాండ్ చేస్త ఆర్డివో కార్యాలయం ఏఓ, తాహశీల్థార్ కార్యాలయం డిప్యూటి తాహశీల్థార్లతో పాటు మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణలకు విన్నతి ప్రతాలను అందజేశారు. గుడివాడలో క్రీడాలు ప్రొతహించాలని, క్రీడాకారులలో ఉన్న నైపూణ్యతను వెలికితీసి జాతీయ, అంతర్ జాతీయస్థాయిలో నిలబెట్టేందుకు ఎన్టిఆర్ స్టేడియం నిర్మించడం జరిగిందన్నారు. గత 2సం॥లుగా స్టేడియంలో జాతీయ, రాష్ట్రస్థాయి పోటిలు నిర్వహించకుండ క్రీడాలకు తూట్లు పోడవడం జరిగిందన్నారు. వ్యాపార దోరణితో చిన్న పిల్లలు అడుకునే ఆట స్థలాన్ని తీసివేసి, ఆ ప్రదేశంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిచండం ఎంతవరకు సబ్బవు అన్నారు. మున్సిపాలిటి నుండి ఎంటివంటి పర్మిషన్లు లేకుండ నిర్మాణం చేయిడం, అనుమతులు లేకుండా బహిరంగ వేలం వేయడం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే బహిరంగ వేలం నిలుపుదల చేయాలని, సంబంధిత అధికారులు స్టేడియంలో క్రీడా క్యాలెండర్ అమలు అయ్యేలా చర్యలు తీసుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారలు, మాలమహానాడు నాయకులు రేమ్మల్లి రాజేష్, బి.క్రాంతి, బాబీ, విజయదాసు, అజిత్, గణేష్, దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం గొప్ప విషయం: డియస్పి శ్రీకాంత్



గుడివాడ : భక్తులకు, దీక్షా దారులకు ఉచితంగా అయ్యప్ప దేవస్థానం అన్నదానం చేయడం అభినందనీయమాని గుడివాడ డియస్పి శ్రీకాంత్ అన్నారు. గురవారం స్థానిక బంటుమిల్లి రోడ్డులోని స్వామి అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మాలదారులకు సద్ది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సద్ది కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 1,2టన్ సిఐలు కె. శ్రీనివాసరావు, బి.తులసిధర్, దేవస్థానం అధ్యక్షుడు కొత్త వీరయ్య, ఆర్యవైశ్య మహాసభ కృష్ణా జిల్లా అధ్యక్షుడు యక్కలి మణిదీప్, ప్రధాన కార్యదర్శి చెక్క రామ్సుధీర్, కోశాధికారి సి. హెచ్ మల్లిక్, భక్తులు పాల్గొన్నారు.

## రజకుల ఆత్మగౌరవ సభ విజయవంతం చేయండి: నైనావరపు శేషుబాబు




గుడివాడ : ఈనెల 26వ తేదీన ఆదివారం రాష్ట్ర రజకుల ఆత్మగౌరవ సభను నాగర్జు యూనివర్సిటీ ఎదురుగా భారీగా బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని రజక సంఘం నాయకుడు నైనవరపు శేష అన్నారు. గురువారం స్థానిక కమ్మవారి కళ్యాణమండపంలో రజకుల అత్యగౌరవ సభ పోస్టరును అవిష్కరించారు. అనతంరం అయన మాట్లాడుతూ రజక ఆత్మగౌరవ బహిరంగ సభకు ప్రతి రజక యువత కూడా పాల్గొనాలని విజయవంతం చేయాలన్నారు. శ్రీనివాసరావు(జూ.జమదగ్ని), పి.సాయి, నాగేశ్వరావు, మల్లెపల్లి వెంకయ్య, పాల్గొన్నారు.

## ప్రముఖ నాడీ వైద్యులు డాక్టర్ శశిధర్ నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే బలరామ్, మాజీ ఎమ్మెల్యే గరటయ్య



వేటపాలెం, నవంబర్ 23, ప్రజాపాలన : వేటపాలెం మండలం కొత్తపేటలోని విఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాల ప్రాంగణంలో, ప్రముఖ నాడీ వైద్యులు డాక్టర్ జి.శశిధర్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, అద్దంకి మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచుగరటయ్య లు హాజరై, డాక్టర్ శశిధర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చుండూరు వాసు, మున్సిపల్ కో– ఆప్షన్ సభ్యులు షేక్ హ్యూమయూన్ కబీర్, రవి షాపింగ్ మాల్ అధినేత తిరువీధుల రవికుమార్, కీర్తి వెంకట్రావు, కంపా అరుణ్, పొద ప్రసాద్, గోలి గిరి, కిరణ కుమార్, చందు, మాణిక్యారావు, సుధాకర్ మాస్టర్, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్ట



వేటపాలెం, నవంబర్ 23, ప్రజాపాలన : వేటపాలెం మండలం పందిళ్ళపల్లి గ్రామంలో శ్రీ మణి కంఠ సేవాసమితి ఆధ్వర్యంలో, అయ్యప్ప స్వామి విగ్రహంతో పాటు, పలు దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్టా మహోత్సవ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పందిళ్ళపల్లి శివాలయంఎదురు, పాత సత్రంస్థలంలో నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయం నందు, శ్రీ మణి కంఠ స్వామి, శ్రీ విఘ్నేశ్వర స్వామి, శ్రీ దుర్గాంబికాదేవి, శ్రీ సుబ్రహ్మణ్యస్వామి, దారు ధ్వజస్తంభం, వ్యాఘ్రవాహనం, అష్ట బలిపీఠములు, విమాన శిఖరకలశములు, ఆదిత్య నవగ్రహ దేవతమూర్తులు, జంట నాగదేవతలు, యంత్రశిలా విగ్రహ ప్రతిష్టలు అత్యంత ఘనంగా నిర్వహించారు.ప్రతిష్టా మహోత్స వం, ప్రత్యేక పూజా కార్యక్రమాలలో, ఆయా రంగాల ప్రముఖులు, రాజకీయ అతిరథ మహారథులు, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

## సంక్షేమం అభివృద్ధికి, వైయస్ జగన్ ప్రాధాన్యం



బ్రహ్మంగారిమఠం ప్రజా పాలన ప్రతినిధి:ప్రజలకు సంక్షేమ పథకాలు రావాలంటే మరల జగనన్నే ముఖ్యమంత్రి కావాలని వైఎస్ఆర్సిపి నాయకులు తెలిపారు, ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే? కార్యక్రమంలో భాగంగా గురువారం బ్రహ్మంగారిమఠం డి. నేలటూరు సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు, ఈ కార్యక్రమానికి ఎంపీపీ వీరనారాయణరెడ్డి, జడ్పిటిసి రామ గోవిందరెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, ప్రతి కుటుంబానికి జగనన్న చేసిన మేలును వివరించారు సంక్షేమ పథకాల ద్వారా చేకూర్చిన లబ్ధిని గుర్తించుకుని రానున్న ఎన్నికల్లో జగనన్నను ఆశీర్వదించాలని కోరారు, అనంతరం జడ్పిటిసి రామ గోవిందరెడ్డి మాట్లాడుతూ, నేలటూరు సచివాలయం పరిధిలో 14 కోట్ల పైచిలుకు అందించడం జరిగిందని, రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి పాలనలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చినట్లు తెలిపారు, సచివాలయం వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిటికే ప్రభుత్వ పాలనను సీఎం తీసుకొచ్చారని చెప్పారు, పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి ఎంత లబ్ధి చేకూరిందో ఇంటింటికి వెళ్లి బుక్ లేట్ అందజేయాల్సిన బాధ్యత వాలంటీర్లు స్థానిక నాయకులపై ఉందని సూచించారు, ప్రభుత్వం చేసిన మంచిని వివరించి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగస్వామ్యలని చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రత్నకుమార్, సహకార సంఘం చైర్మన్ సుబ్బారెడ్డి, మైదుకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మన్యం శంకర్ రెడ్డి, మన్యం సుబ్బరామిరెడ్డి, %దీ%. మఠం వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు పోచం రెడ్డి రఘురామిరెడ్డి, నాగిశెట్టిపల్లె సర్పంచ్ వాకమల్ల అనంతరెడ్డి, దిరసవంచ పంచాయితీ రాళ్లపాటి అమిర్ భాషా, ఎంపీటీసీలు, మరియు బసిరెడ్డి దుగ్గిరెడ్డి, సచివాలయ కన్వీనర్ జోగయ్య, నాగిశెట్టిపల్లె సచివాలయం కన్వీనర్ వాకమల్ల సుభాష్ చంద్ర రెడ్డి, శేషారెడ్డి, రామకృష్ణారెడ్డి ,నాగేశ్వర్ రెడ్డి, గృహ సారథులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**శుక్రవారం 24, నవంబరు 2023**

## అరుంధతీరాయ్ నోరు నొక్కే చర్యలు!

ప్రముఖ రచయిత్రి, బుకర్ ప్రైజ్ అవార్డు గ్రహీత అరుంధతీరాయ్ జర్మనీ వెళ్ళడానికి భారత ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. జర్మనీలో ఈ నెల 15వ తేదీ నుంచి డిసెంబర్ 3వ తేదీ వరకు జరిగే 'మ్యూనిచ్ లిటరరీ ఫెస్టివల్' లో ఆమె పాల్గొనవలసి ఉంది. ఈ లిటరరీ ఫెస్టివల్‌లో తొలిరోజు అరుంధతీరాయ్ ప్రారంభోపన్యాసంతో పాటు, మర్నాడు జరిగే చర్చా గోష్ఠిలో ఆమె పాల్గొనవలసి ఉంది. పదమూడేళ్ళ క్రితం వచ్చిన ఫిర్యాదును ఆధారం చేసుకుని గత నెలలో అరుంధతీరాయ్‌పై కేసు నమోదు చేసి ఆమె విదేశీయానాన్ని కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంది. బ్యాంకులకు లక్షల కోట్ల రూపాయలు ఎగవేసిన వారు విదేశాలకు పారిపోకుండా ఈ ప్రభుత్వం ఎందుకు అడ్డుకోలేకపోయిందనే ప్రశ్న ఈ సందర్భంగా ఉదయిస్తోంది. 'రిపోర్టర్స్ విథౌట్ బార్డర్స్ ప్రెస్ ఫ్రీడం' ఇండెక్స్‌లోని 180 దేశాల్లో భారత దేశం 161వ స్థానానికి చేరడం మన దేశంలో జర్నలిస్టులు, రచయితల భావ ప్రకటనా స్వేచ్ఛ ఏ స్థాయిలో ఉందో తెలియచేస్తోంది. అరుంధతీరాయ్‌పై పదమూడేళ్ళ నాటి ఫిర్యాదుననుసరించి ఇప్పుడే ఎందుకు కేసు పెట్టారు? అన్నది చర్చనీయాంశమైంది. కశ్మీర్ సమస్యపై అరుంధతీరాయ్ చేసిన ప్రసంగంపై అభ్యంతరం తెలుపుతూ సుషీల్ పండిట్ అనే కశ్మీరి పండిట్ 2010లో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు చేసిన పదమూడేళ్ళ తరువాత ఇప్పుడు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఇచ్చిన ఆదేశాల మేరకు గత నెలలో ఆమెపై కేసు నమోదైంది. 'అరుంధతీరాయ్ రెచ్చగొట్టే విధంగా ఉపన్యసించి, భిన్నవర్గాల మధ్య శత్రుభావాన్ని పెంచార'ని ఆమెపై 153ఎ, 153బి సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసు రుజువైనట్టయితే గరిష్ఠంగా ఏడేళ్ళు శిక్షపడే అవకాశం ఉంది. అరుంధతీరాయ్ కశ్మీర్‌పై మాట్లాడినందుకు 2010లో ప్రభుత్వం తొలిసారిగా ఆమెను అప్పుడే అరెస్టు చేసింది. పదమూడేళ్ళ క్రితం వచ్చిన ఫిర్యాదుపై ఆమెను విచారించాలన్న భారత ప్రభుత్వ నిర్ణయాన్ని ఈ ఏడాది జరిగిన ఫ్రాంక్‌ఫర్ట్ బుక్ పెయిర్‌లో ప్రముఖ రచయిత సల్మాన్ రష్దీ తీవ్ర స్థాయిలో విమర్శించారు. కశ్మీర్‌కు చెందిన సనాఇర్షాద్ మట్టూ అనే ఫోటో జర్నలిస్టు గత ఏడాది పులిడ్జర్ అవార్డుకు ఎంపికైంది. కోవిడ్ 19 రెండవ దశలో ఆక్సిజన్ అందక, ఆస్పత్రులలో బెడ్లు లేక ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలపై, కనీస సదుపాయాలందక అనేక మంది మృతి చెందడంపై అమిత్ దేవ్, అడ్సన్ అబిది, డానిష్ సిద్ధికితో కలిసి ఫోటో ఫీచర్ రంగంలో ఆమె చేసిన కృషికిగాను ఈ అవార్డుకు ఆమెను ఎంపిక చేశారు. ఈ అవార్డు తీసుకోవడానికి అమెరికా వెళ్ళడానికి సిద్ధమవగా న్యూఢిల్లీ ఎయిర్ పోర్టులో ఇమిగ్రేషన్ అధికారులు ఆమెను నిలిపివేశారు. ఏ కారణం చేత ఆమె విదేశాలకు వెళ్ళకుండా నిలిపివేస్తున్నదీ చెప్పకుండా ఆమె ఎయిర్‌లైన్ టికెట్టు పైన స్టాంప్ వేసేసి వెనక్కి పంపించేశారు. కోవిడ్ రెండవ దశలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలికితీసినందుకే ఈ అవార్డు అందుకోనీయకుండా ప్రభుత్వం అడ్డుకుందని స్పష్టమవుతోంది. భారత ప్రభుత్వ చర్యను తీవ్రంగా ఖండించిన ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ అనేక మంది కశ్మీరీ ప్రముఖులను కూడా విదేశాలకు వెళ్ళకుండా ఇలాగే అడ్డుకుందని ఆరోపించింది. అరుంధతీరాయ్ 1997లో రాసిన 'ద గాడ్ ఆఫ్ స్మాల్ థింగ్స్' అన్న నవలకు ప్రతిష్ఠాత్మకమైన బుకర్ ప్రైజ్ రావడంతో అంతర్జాతీయంగా ఆమెకు పేరు ప్రఖ్యాతులు వచ్చాయి. ఈశాన్య ప్రాంతంలోని షిల్లాంగ్‌లో జన్మించిన అరుంధతీరాయ్ తల్లి కేరళకు చెందిన క్రిస్టియన్, తండ్రి బెంగాల్‌కు చెందిన హిందువు. వారిరువురూ విడిపోవడంతో తల్లితోపాటు ఆమె కేరళకు వచ్చేశారు. ఢిల్లీలో ఆర్కిటెక్చర్ చదివారు. సామాజిక, రాజకీయ అంశాలపై నిర్మొహమాటంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేయడమే కాకుండా, అనేక రచనలు చేస్తున్నారు. అవి ప్రవాహంలా వచ్చి దేశవిదేశీ పాఠకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. నర్మదా బచావ్ వంటి సామాజిక ఉద్యమంలో మేధాపట్కర్‌తో కలిసి పాల్గొన్నారు. ఆ ఉద్యమ సమయంలోనే మేధాపట్కర్ గుజరాత్‌లోని సబర్మతి ఆశ్రమం వద్ద వున్నప్పుడు బిజెపి నేత, ప్రస్తుత ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఆమెపై చేయి చేసుకున్నారని మేధాపట్కర్ ఆయనపై కేసు పెట్టారు. సక్సేనా హైకోర్టుకు కెళ్ళి ఆ కేసుపై స్టే తెచ్చుకున్నారు. సక్సేనా ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌గా నియమితులైనప్పుడు మేధాపట్కర్‌పై ఆయన చేసిన దాడి కేసు గురించి పలువురు ప్రస్తావించారు. మేధాపట్కర్‌తో కలిసి నర్మదా బచోవో ఆందోళనలోను, పత్రికా స్వేచ్ఛపై జరిగిన దాడులకు, అరెస్టులకు నిరసనగా చేపట్టిన ఆందోళనల్లోనూ, ముఖ్యంగా న్యూస్‌క్లిక్ ఎడిటర్ ప్రబీర్ పురకాయస్థ, దాని హెచ్ఆర్ డైరెక్టర్ చక్రవర్తిలను అరెస్టు చేసినప్పుడు, దానికి నిరసనగా చేపట్టిన ఆందోళనలోనూ పాలు పంచుకోవడం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి, ఢిల్లీ లెఫ్టి నెంట్ గవర్నర్‌కు మింగుడుపడలేదు. న్యూస్‌క్లిక్‌పై దాడి చేసిన వారం రోజుల కల్లా అరుంధతీరాయ్‌పై కేసు నమోదైంది. నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రంలో బిజెపి పాలన సాగుతున్న సమయంలోనే అనేక మంది వేల కోట్ల రూపాయలు బ్యాంకు రుణాలను ఎగవేసి విదేశాలకు పారిపోయారు. ఇలా పారిపోయిన ఎగవేతదారుల్లో నీరవ్ మోడీ, నీషల్ మోడీ, లలిత్ మోడీ, విజయ్ మాల్యా, మెహుల్ చోక్స్ తదితరులున్నారు. ఇలా 33 మంది ఎగవేతదారులు విదేశాల్లో తలదాచుకుంటున్నట్టు కేంద్ర ప్రభుత్వమే పార్లమెంటులో ప్రకటించింది. వీరిపైన సిబిఐ కేసులు నమోదు చేసింది. ఈ ఎగవేతదారుల్లో ఇరవై మంది ప్రధాని మోడీకి సన్నిహితులు. ఈ తొమ్మిదేళ్ళ బిజెపి పాలనలో ఎగవేత వల్ల బ్యాంకులకు పన్నెండున్నర లక్షల కోట్ల రూపాయలు నష్టం వాటిల్లినట్టు పార్లమెంటులో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్వయంగా ప్రకటించారు. బ్యాంకుల నుంచి ఒక్కొక్కరూ వందల, వేల కోట్ల రూపాయల రుణాలు తీసుకున్న ఈ ఎగవేతదారులు విదేశాలకు పారిపోతే, వారిపైన కేసులున్నా అడ్డుకోని ప్రభుత్వం, ఒక రచయిత్రిపైన కేసును చూపించి విదేశాలకు వెళ్ళకుండా అడ్డుకోవడమేమిటని, ఏ కేసు లేకున్నా ఒకఫోటో జర్నలిస్టు అవార్డు తీసుకోవడానికి అమెరికా వెళ్లకుండా అడ్డుకోవడమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఎగవేతదారుల్లో కొందరు అధికార పార్టీలో చేరిపోతే, వారిపైన వున్న కేసులు అంగుళం కూడా ముందుకు ఎందుకు కదలవో నిజంగానే అంతుపట్టని ప్రశ్న. జర్మనీలో జరుగుతున్న మ్యూనిచ్ లిటరరీ ఫెస్టివల్‌కు వెళ్ళకుండా అరుంధతీరాయ్‌ను అడ్డుకోగలిగిన కేంద్ర ప్రభుత్వం ఆమె గొంతును అడ్డుకోలేకపోయారు. మ్యూనిచ్ లిటరరీ ఫెస్టివల్‌కు ఆన్‌లైన్‌లో ఆమె చేసిన ప్రసంగం 'స్క్రోల్.ఇన్' సౌజన్యంతో ఈ విధంగా ఉంది.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
editor. prajapalana@gmail.com
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

# దళిత మహిళా విద్యావంతులు

# రాజకీయాల్లోకి రావాల్సిన సమయమిది

ప్రపంచంలో వేగంగా వస్తున్న మార్పులను అనుసరించి భారతీయ సమాజం కూడా ఆధునీకరించ బడుతుంది. విద్య, వైద్య, ఆరోగ్య, వాణిజ్య, పారిశ్రామిక, పర్యావరణ, సాంకేతిక రంగాల్లో స్త్రీలు ముమ్ముందుకు దూసుకుపోతున్నారు. సమాజంలో వస్తున్న మార్పులకు స్త్రీలు అంకురార్పణ చేస్తున్నారు. ప్రతి కుటుంబంలోనూ స్త్రీలు తమ జ్ఞానాన్ని సాధికారికతను ప్రదర్శిస్తూ సమాజ పురోగతిని శాసిస్తున్నారు. సుమారు వందమంది మహిళా శాస్త్రవేత్తలు ఇంజనీర్లు చంద్రయాన్-3 మిషన్‌లో కీలకంగా తమ సేవల్ని అందించారు. రీతు కరిథల్, భారతదేశపు రాకెట్ మహిళగా ఈ తరానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. ప్రపంచంలో జరుగుతున్న ప్రతి పరిణామంలోనూ స్త్రీలు వారి ప్రతిభను చూపుతూనే వున్నారు. ఇది వారి వ్యక్తిత్వంలోని ఔన్నత్యం. వివక్ష, అణిచివేత, వీరిని నిలువరించలేక పోతున్నాయి. అన్ని రంగాల్లో ప్రాముఖ్యతను సాధించడానికి వివక్షకు వ్యతిరేకంగా వారు యుద్ధం చేస్తూనే కొనసాగుతున్నారు. గత రెండు సంవత్సరాలలో ప్రకటించిన శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డులలో స్త్రీలకు ఒక్క అవార్డు కూడా లభించలేదు. ఈ అవార్డులను ప్రతి సంవత్సరం 45 ఏళ్ళ లోపు వయసు వున్న 12 మంది అసాధారణ యువ శాస్త్రవేత్తలకు యివ్వడం జరుగుతుంది. ఈ అంశంపై పలువురు మహిళా శాస్త్రవేత్తలు తమ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఏ రంగంలో అయినా సామర్థ్యాలను అంచనా వేసేటప్పుడు హేతుబద్ధకత అవసరం. 1958 నుండి ఆరు దశాబ్దాలుగా 592 భట్నాగర్ బహుమతుల్ని స్వీకరించారు. ఇప్పటి వరకు 20 మంది మహిళా శాస్త్రవేత్తలకు మాత్రం అవార్డు లభించింది. మహిళలు కుటుంబ, సమాజ బాధ్యతలు పూరించేందుకు కోల్పోయిన కెరీర్ సంవత్సరాలను వారి జీవ సంబంధ వయస్సుతో నిర్ణయించకుండ "అకడమిక్" వయస్సును పరిగణించాలని పలువురు విద్యావేత్తలు అభిప్రాయ పడుతున్నారు. నోబెల్ బహుమతి గ్రహీతల్లో స్త్రీకి ప్రాధాన్యం లేకపోవడంపై 2019లో నేచర్‌లో ఒక వ్యాసం ప్రచురించబడింది. ఈ వివక్షను వారు సైద్ధాంతికంగా అధ్యయనం చేసినపుడు పలు ఆసక్తికర విషయాలు సాక్షాత్కరింపబడ్డాయి. మహిళలకు అందుబాటులో వున్న వనర్లు తక్కువగా వుండటం, అందువల్ల వారి ప్రచురణలు పురుషులతో పోల్చినప్పుడు తక్కువగా వుంటున్నాయి. అధ్యాపక రంగాల్లో వున్న మహిళలు పురుషులతో సమానంగా వారి ప్రచురణార్థం ఖర్చు చేసుకోలేక ప్రచురణలలో వెనుకబడుతున్నారు. అసంఘటిత కార్మిక రంగంలో స్త్రీల ఉత్పాదకతపై పరిశోధన గావించిన క్లాడియా గోల్డిన్‌కు ఆర్థిక శాస్త్రంలో 2023లో నోబెల్ బహుమతి లభించిన నేపథ్యంలో ఈ చర్చ ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే ఈ సంవత్సరం వివిధ రంగాల్లో నోబెల్ బహుమతి పొందినవారిలో మహిళా ప్రాతినిధ్యం పెరిగింది. మానవ నాగరికతను మనం పరిశీలించినపుడు ప్రతి కీలకమైన పరిణామంలో స్త్రీ ప్రధాన భూమిక పోషించింది. భారతదేశం బ్రిటీష్ వారి అణచివేతను ఎదుర్కోవలసినప్పుడు ముందుండి పోరాటాన్ని నడిపించిన ధీర వనితలు ఎందరో దేశం కోసం అశువులు బాశారు. గృహహింస, అణచివేతను ఎదుర్కోవలసి వచ్చిన సందర్భాల్లో పదునుదేలుతూనే వున్నారు. ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్రం నుంచి చర్చించుకున్నపుడు కుల మతాలకు తావులేకుండా కొల్లిపర సీతమ్మ, కొర్రపాటి అంతమ్మ, నాదెళ్ళ రంగమ్మ, మల్లంపాటి రత్నమణిక్యమ్మ,



దోనేపూడి బాలమ్మ, గొర్రెపాటి సరస్వతమ్మ మానేపల్లి సరళాదేవి, సూరపనేని వెంకట సుబ్బమ్మ, మిక్కిలినేని వరలక్ష్మమ్మ మొదలుగు మహిళా మణులు స్వాతంత్ర్యోద్యమ సమరాన్ని కదన రంగంలో ముందుండి నడిపారు. పోరాటాలు భారతీయ మహిళలకు కొత్తగా నేర్పించాల్సిన పనిలేదు. వారి మాతృత్వం, కరుణ, సమానత్వం వారి వ్యక్తిత్వ వికాసానికి పునాది. ఈనాడు భారతదేశంలో స్త్రీ సాధికారికతపై విస్తృత చర్చ ఊపందుకుంది. డా॥బి.ఆర్.అంబేడ్కర్ 1949లో ప్రతిపాదించిన హిందూ కోడ్ బిల్లు పార్లమెంటు ఆమోదం పొందకపోవడానికి కారణం అప్పటి భారత సమాజంలో చిట్టెంగట్టుకుపోయిన అసమానలు. స్త్రీ ఆర్థిక స్వావలంబన, ఆర్థిక స్వేచ్ఛ ఆనాడు ఎవరికీ కొరుకుడు పడలేదు. నూతన పార్లమెంటు భవనంలో చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తొలి బిల్లును ప్రవేశపెట్టారు. ఇది చారిత్రాత్మక నిర్ణయం. అసలు చట్ట సభల్లో 33 శాతం మహిళలకు కేటాయించాల్సిన ఆవశ్యకత భారతదేశానికి ఎందుకు కలిగిందో ఆలోచించాలి. 1970లో లోక్‌సభాలో వీరి ప్రాధాన్యం 5 శాతంగా వుండగా, 2009లోనే అత్యధికంగా 15 శాతం మంది మహిళా ప్రతినిధులు లోక్‌సభలో ప్రవేశించారు. 12.7% ప్రతినిధులు రాజ్యసభలో సభ్యత్వం పొందగలిగారు. ఈ గణాంకాలు భారతీయ సమాజం సమానత్వానికి ఎంత దూరంలో వుందో స్పష్టం చేస్తున్నాయి. ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు నిండాక కూడా రాజకీయ రంగంలోని లింగవివక్షను రూపుమాపడానికి సామాజిక, సాంస్కృతిక ఆర్థిక అసమానతలనూ రూపుమాపవల్సి వుంది అని గుర్తించాలి. ప్రముఖంగా రాజకీయాల్లో స్త్రీ పాత్రపై విశ్లేషించినపుడు పలు ఆసక్తికర అంశాలు మనముందుకు వస్తున్నాయి. కేవలం ప్రాతినిధ్యం వలన రాజకీయ సమానత్వం సాధ్యమేనా? లేదా క్రియాశీలక నిర్ణయాధికారానికి స్త్రీలు ఆయా రాజకీయ పార్టీల్లో సమర్థులుగా పరిగణింపబడుతున్నారా? అనేక సందర్భాల్లో డిబేట్స్‌లో కానీ, సోషల్ మీడియాలో గానీ రాజకీయ నాయక మణులుగా గొంతు విప్పుతున్న స్త్రీలు టార్గెట్ చేయబడుతున్నారు. ఇది రాజకీయ చైతన్యవంతులుగా ముందుకు వస్తున్న వారిని నీరు గార్చుతుంది. వ్యక్తిగత దూషణలు శృతిమించుతున్నాయి. ఒక పార్టీకి ప్రతినిధులుగా ఎదిగిన స్త్రీలు అవతలి పార్టీలలో వున్న మహిళా నాయకురాళ్ళను దారుణంగా దుర్భాషలాడుతుండడం గమనిస్తున్నాము. ఆయా రాజకీయ పార్టీల వేదికను గౌరవిస్తూనే, పార్టీల కతీతంగా స్త్రీలందరూ ఐక్యంగా నైతిక విలువలు పెంపొందాలి. సమస్యలపై పోరాటం జరగాలి అని ప్రజలు ఆశిస్తున్నారు. వ్యక్తిగత పోరు వల్ల రాజకీయాలలో వున్న స్త్రీ గౌరవం ఇనుమడించే అవకాశంలేదు. నేటి స్త్రీలు ఆయా రాజకీయ పార్టీల ఎజెండాలకు తలాడించే వారుగా వున్నారా లేదా స్వతంత్ర భావవ్యక్తీకరణ ద్వార స్ఫూర్తిదాయకంగా వుండదల్చుకున్నారో నిర్ణయించుకోవాల్సిన సందర్భం యిది. నేటి స్త్రీలకు రాజకీయ ప్రాతినిధ్యం గురించి ఆలోచన జరుగుతున్న తరుణంలో నూతన బిల్లులో బిసి, మైనార్టీ, స్త్రీలకు లభించనున్న ప్రాతినిధ్యంపై స్పష్టత కొరవడింది. స్త్రీ సాధికారికతని వారి సుస్థిత ఆర్థిక ప్రగతి, పురోగతి దిశానిర్దేశిస్తాయి. బహిరంగ ప్రదేశాల్లో భద్రత, సమానత్వం పెంపొందించడం ద్వారా మరింత మహిళా భాగస్వామ్యం మెరుగుపరచడానికి అవకాశం వుంటుంది. అదే విధంగా అసంఘటిత స్త్రీలు, విద్యాధికులతో పోల్చినపుడు ఓటు హక్కును వినియోగించుకోవడంలో స్వేచ్ఛగా స్వతంత్రంగా వ్యవహరిస్తున్నట్లు పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. విద్యావంతులైన స్త్రీలు రాజకీయ నాయకురాళ్ళుగా మరింత ఉత్సాహంగా భాగస్వాములు కావల్సి వుంది. ఈ లక్ష్యాలు నెరవేరడానికి స్త్రీపై పెట్రేగిపోతున్న దమనకాండను నిలువరించాలి. విద్యార్జన కొరకు స్కూళ్ళకు, కాలేజీలకు వెళ్తున్న వారిపై లైంగిక దాడుల నుండి సమాజం రక్షణ కల్పించాలి. ప్రేమ పేరుతో యువతులపై కొనసాగిస్తున్న హింసకు చరమగీతం పాడాలి. హత్యలు, సామూహిక అత్యాచారాలు కలిగిస్తున్న మానసిక ఒత్తిళ్ళు తాళలేక ఆత్మహత్యలకు, బలవన్మరణాలకు నెట్టబడుతున్నారు. ఎందరో అబలలు అభద్రత నుండి యువతులను మరింత సమర్థవంతంగా ప్రభుత్వాలతో కలిసి సామాజిక బాధ్యతగా రక్షించుకోవాలి. ఆనాడే వారు అభివృద్ధిలో కీలక భాగస్వాములు కాగలుగుతారు. సాధికారికతకు విద్యతోపాటు ఆర్థిక స్వావలంబన, స్త్రీల వుత్పాదకత పెరగాలి. వీరి జీవన గమనాన్ని నిర్దేశించే చట్టాల రూపకల్పనలో వారి వాణి బలంగా వినిపించాల్సివుంది. డా॥బి.ఆర్.అంబేడ్కర్ అన్నట్లు ఆర్థిక స్వావలంబన భారతీయ సమాజంలో స్త్రీకి యింకా పూర్తిగా లభించలేదు. అందుకే వారి రాజకీయ ప్రాతినిధ్యం పది నుండి పదిహేను శాతానికి పరిమితమైంది. నూతన నారీ శక్తి వందన చట్టం అమలులోకి వస్తే లోక్‌సభలో 543 సీట్లు మరియు రాష్ట్రాల శాసనసభల్లో మొత్తం సీట్లలో 33 శాతం సీట్లు మహిళలకు రిజర్వ్ చేయబడతాయి. ఈ నేపధ్యంలో ఎక్కువమంది స్త్రీలు నాయకులుగా ఈ దేశానికి అవసరం. స్త్రీ నాయకురాలైనపుడు వ్యవస్థలో నీతి, నిజాయితీ, నిస్వార్థ సేవ, మాతృస్వామ్య గుణం వర్ధిల్లుతాయి. వీరి సారధ్యంలో దేశం నిష్పాక్షికంగా పురోగతి సాధిస్తుంది. మహిళల అభివృద్ధి నుండి మహిళల నేతృత్వంతో అభివృద్ధి ఆకాంక్షిస్తున్న వేళ కేవలం రాజకీయ ప్రాతినిధ్యం సరిపోదు. ఆయా పార్టీలు రాజకీయ అవగాహనా తరగతి నిర్వహించి వారిని ప్రోత్సహించవలసి వుంది. నూతన నారీ శక్తి వందన చట్టం అమలులోకి వస్తే లోక్‌సభలో 543 సీట్లలో 180 సీట్లు మరియు రాష్ట్రాల శాసన సభల్లో మొత్తం సీట్లలో 33% సీట్లు మహిళలకు రిజర్వ్ చేయబడతాయి. ఎస్‌సి, ఎస్‌టి స్త్రీలకు వారి కోటా ఆధారంగా ప్రాధాన్యత నిర్ణయించబడుతుంది. బి.సి., మైనార్టీ, స్త్రీల విషయంలో స్పష్టత కొరవడింది. ఈనాడు రాజకీయ రంగంలోనూ స్త్రీ ఒంటరి పోరాటం చేస్తుంది. ఇది ఔత్సాహిక మహిళలలో నిరుత్సహం కలిగిస్తుంది. రాజకీయ ప్రవేశం స్త్రీ ఔన్నత్యాన్ని, వ్యక్తిత్వాన్ని ఇనుమడింప జేసేదిగా వుంటే మరింత మంది మహిళా మణులు ఈ రంగంలోకి కదంతొక్కే అవకాశం వుంటుంది. ఏ రాజకీయ సమస్య అయినా పరస్పర దూషణ ద్వారా రెండు పక్షాల మహిళా మణులు పురుషాధిక్య సమాజం చేతిలో పావులుగా మిగిలిపోతున్నారనే బాధ కలుగుతుంది. ఈ పరిస్థితి మారాలి. పార్టీలకు అతీతంగా మహిళా నాయకురాళ్ళు ఎదుర్కొంటున్న అణచివేతకు వ్యతిరేకంగా గొంతెత్తాలి. అదే విధంగా అణగారిన మహిళలను ముందుకు నడిపించాలి. నేటి సమాజానికి మాతృస్వామిక భూమికపై నిర్మించాలి. నిజాయితీ పరులైన స్త్రీలు భారతదేశాన్ని ముందుండి దిశా నిర్దేశం చేయాలి. వారి సారధ్యంలో దేశం నిష్పాక్షికంగా పురోగతి సాధిస్తుంది. చట్టాల్ని రూపొందించే ప్రక్రియలో భాగస్వామ్యం అసమానతల్ని రూపుమాపడానికి సమిష్టి కార్యాచరణకు పునాది. ఈ దిశగా సమానత్వం పునాదిగా గలిగిన సమాజాన్ని నిర్మిద్దాం.

**డా॥ కత్తి సృజన**
**అసిస్టెంట్ ప్రొఫెసర్**
**పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీ**

## ప్రహసనం

ప్రాంతీయత అంటే గిట్టని
జాతీయ నాయకత్వం
పిచ్చుకల పైననా ?
బ్రహ్మాస్త్ర ప్రయోగం

హోదాను మరిచి విష ప్రసంగాలు
పసికందులపై సవతి ప్రేమలు
శకుని కపట పగల సెగల కుట్రలు
కక్షలు వివక్షలు కుతంత్రాలు


తెలంగాణ రాష్ట్రం నచ్చని కేంద్ర పెద్దలు
నానా రాష్ట్రాల యోగుల, బోగుల,
బైరాగుల విన్యాసాలు
విమానాల్లో వీసా– గీసా రాకపోకలు

దూషణ భూషణలతో చెవులు చిల్లులు

ప్రజల మంచి చెడులకు తిలోదకాలు
అలవికాని మ్యానిఫెస్టోల ప్రలోభాలు
నేత అనైతిక గులాములుగా సలాములు
సుతిమెత్తగా దేశ ఖజానాకు బురిడీలు

అత్యున్నత ప్రజాస్వామ్య భారతదేశం
మాయోపాయాలతో జగన్నాటకం
ప్రధానులు తమ హోదాను విడిచిన
వైనం
జనమున్నిక కోల్పోయిన ఎన్నికల
ప్రహసనం

**నమిలకొండ నాగేశ్వర్ రావు**



# వర్మ సీడ్ ను బాపట్లలో ఆపేదెవరు..?



బాపట్ల జిల్లా ప్రజపాలన నవంబర్ 23టిడిపి ఇంచార్జ్ నరేంద్ర వర్మ స్పీడును బాపట్లలో హై స్పీడ్ లో సాగుతుంది. అన్ని వర్గాల ప్రజలను బేధాలు లేకుండా అందర్నీ కలుపుకొని గెలుపే లక్ష్యంగా కుటుంబీకుడిగా వెన్నంటూనే ఉంటున్నాడు. ఈ స్పీడ్ ను తట్టుకోలేక వైసీపీ సతమతమవుతుంది. దీంతో వర్మను ఎలాగైనా అడ్డుకోవాలని ప్రయత్నం చేస్తుంది.వైసీపీ మైండ్ గేమ్ లో బలవుతున్న నల్లమోతువారిపాలెం సర్పంచ్ మాడా సుబ్రహ్మణ్యం నియోజకవర్గంలో రోజురోజుకు టిడిపి కి పెరుగుతున్న ప్రజాదరణ మద్దతు మింగుడు పడక డబ్బు ఖర్చు పెట్టేందుకు ఓ వ్యక్తిని వైసిపి మైండ్ గేమ్ తో నియోజకవర్గంలో పలు విధాలుగా ప్రయత్నాలను ముమ్మరం చేస్తుంది.ఇందులో భాగంగా నల్లమోతువారిపాలెం సర్పంచ్ మాడ సుబ్రహ్మణ్యం తెర మీదకి తీసుకొచ్చి అతని చేత ఏదో ఒక పనులు చేస్తూ దానికి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీలో ఉన్నానని ప్రచారం చేయిస్తున్నారు వర్గపోరుతో సతమతమవుతున్న వైసిపి ప్రజల మైండ్ ను డైవర్ట్ చేసేందుకు టిడిపిపై లేనిపోని అభూత అసత్యాలతో ప్రచారాలు చేసుకుంటున్నారుఇప్పటికే వైసీపీలో ఉన్న ఎస్సీ సామాజిక వర్గం నుంచి కర్లపాలెం ఎంపీపీ యారం వనజ, పిట్టలవానిపాలెం జడ్పిటిసి గోవతోటి సురేఖ విజయ్ , రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకుడు ముప్పిరి రాజశేఖర్ స్థానిక ఎమ్మెల్యే పై విమర్శలు చేస్తూ దూరంగా ఉన్నారు. వీరితోపాటు ఎంతోమంది అసంతృప్తిగా ఉండి ఎన్నికల సమయానికి వైసిపికి బాయ్ బాయ్ చెప్పేందుకు సిద్ధమవుతున్నారు. ఈ తరుణంలో గ్రామస్థాయి నుంచి సమిష్టిగా అందర్నీ కలుపుకొని టిడిపి గెలిపే ధ్యేయంగా పనిచేస్తున్న నరేంద్ర వర్మను పార్టీ కేడర్ ను డిస్టర్బ్ చేసేలా శత విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. క్షేత్రస్థాయి నుంచి సంస్థాగతంగా బలంగా ఉన్న టిడిపిని రానున్న రోజుల్లో మరింత బలోపేతం చేసి విజయ డంఖా మోగించడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు లేకుండా చూడాలి



మొగల్తూరు, నవంబర్ 23 (ప్రజాపాలన ప్రతినిధి) :ధాన్యం కొనుగోలు రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు అధికారులను ఆదేశించారు. మండలంలోని రామన్నపాలెం 2 సచివాలయంలో రైతు భరోసా కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో తప్పులు జరగకుండా రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల కారణంగా కోత కోసి సిద్ధంగా ఉన్న రైతులు ధాన్యాన్ని వెంటనే పట్టుబడులు పట్టేలా చూడాలని ధాన్యం పట్టుబడులకు గన్ని బ్యాగుల ఇబ్బందులు లేకుండా సమయానికి రైతులకు అందించాలని అన్నారు. ఆకస్మిక%శీ%గా ఎదురయ్యే సమస్యలపై అధికారులు చొరవ చూపాలని జి.పి.ఎస్ అమర్చిన వాహనంలో మాత్రమే ధాన్యాన్ని రవాణా చేయాలని అన్నారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు ఏవిధమైన సమస్యలు లేకుండా ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించి దళారులు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేసి నేరుగా రైతులు బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తుందని ఆయన అన్నారు. రైతు భరోసా కింద ఏడాదికి రూ:13, 500 రూపాయలను రైతులకు అందిస్తున్నామనిరైతు భరోసా కేంద్రాల సూచనలు సలహాలను పాటించి రైతులు ముందస్తు దాల్వా సాగును వేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడి ఈదా అనిల్ కుమారి, ఏవో అబ్దుల్ రహీం, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, ఎంపీటీసీ దొరబాబు, రైతులు పెనుమత్స సుబ్బరాజు, పెనుమత్స రంగరాజు, పెద్దిరాజు, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# రాజంపేట అభివృద్ధి మరచిన పాలకులు

**దైన్యస్థితిలో అన్నమయ్య వరద బాధితులు – ఎమ్మెల్సీ భూమి రెడ్డి రామాగోపాల్ రెడ్డి**

**వరద బాధితులను ఆదుకోవాలి – పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు**

రాజంపేట : రాజంపేట పార్లమెంటు పరిధిలో పాలకులు ఈప్రాంత అభివృద్ధిని మరిచారని పశ్చిమ రాయలసీమ శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు.గురువారం రాజంపేట పట్టణంలోని చమర్తి జగన్ మోహన్ రాజు క్యాంప్ కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని పార్లమెంటు కేంద్రాలను జిల్లా కేంద్రం చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాజంపేటను మాత్రం విస్మరించారన్నారు. మంజూరైన వైద్య కళాశాల మదనపల్లికి తరలిపోవడం వెనుక ఎంపీ, ఎమ్మెల్యే, స్థానిక నాయకుల చేతగానితనం వలనేనని అన్నారు. మానవ తప్పిదం వలన అన్నమయ్య డ్యామ్ తెగి సుమారు 40 మంది జల సమాధి అవడమే కాక, వందల సంఖ్యలో పశు నష్టం,వేలాది ఎకరాలలో పంట నష్టం వాటిల్లిందని.కొందరి మృతదేహాలు వరదలలో కొట్టుకుపోయి సముద్రపాలై నేటికీ మృతదేహాలు ఆచూకీ లభ్యం కాలేదని తెలిపారు.ఇంతటి జలవిలయం సంభవించినా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వరద ప్రాంతాలలో పర్యటించి ప్రజలకు అనేక హామీలు గుప్పించి నేటికి రెండేళ్లు పూర్తయినా వరద బాధితులకు పూర్తి సాయం అందించలేకపోయారని విమర్శించారు. 14 మునక గ్రామాలలో పునరావాసం కింద కనీసం ఇంటి కప్పు కూడా నిర్మించలేని దౌర్భాగ్యపు స్థితిలో ప్రభుత్వము ఉందని ఎద్దేవా చేశారు. వరదలలో మృతి చెందిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని చెప్పి కేవలం 7 నుంచి 8 మందికి మాత్రమే మంగంపేట మైనింగ్ లో ఉద్యోగం కల్పించారని తెలిపారు. వేల ఎకరాలలో ఇసుక మేట వేస్తే తొలగించకపోగా రైతులు స్వచ్ఛందంగా మేటలు తొలగించుకుందామనుకున్నా ప్రభుత్వం సహకరించలేదని అన్నారు.గత రెండు దశాబ్దాలలో ఈ ఏడాది అతి తక్కువ వర్షపాతం నమోదయిందని,అన్నమయ్య డ్యాం నిర్మాణం చేపట్టకపోతే ప్రజలు మంచినీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు.భూగర్భ జలాలు తగ్గినప్పుడు ఎలాంటి కార్యాచరణ రూపొందించాలన్న ఇంకిత జ్ఞానం కూడా రాష్ట్ర ప్రభుత్వానికి లేదని దుయ్యబట్టారు.స్థానిక యువతకు ఉపాధి కల్పించడంలో ఎంపీ,ఎమ్మెల్యేలు పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు.రానున్నది టిడిపి ప్రభుత్వమేనని,పార్టీ అధికారంలోకి రాగానే అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణంతోపాటు వరద బాధితులను ఆదుకుంటామని తెలియజేశారు. సర్వజనాసుపత్రిలో టిడిపి హయాంలో ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రం ప్రస్తుత ప్రభుత్వంలో తుప్పుపట్టేలా చేసి మూలన పెట్టడంతో ఈ ప్రాంతంలోని వందలాదిమంది కిడ్నీ బాధిత రోగులు డయాలసిస్ కోసం ఇతర ప్రాంతాలకు తరలి వెళ్తూ నానా అవస్థలు పడుతున్నారని, వెంటనే డయాలసిస్ కేంద్రాన్ని పునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు.

# పసలదీవిలో తెదేపా భవిష్యత్తు గ్యారెంటీ



నరసాపురం, నవంబర్ 23 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని గురువారం నరసాపురం మండలం పసలదీవి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొని గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రజలకు భవిష్యత్తు గ్యారంటీ పథకంలోని అంశాలను వివరించి భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు వాతాడి ఉమామహేశ్వరరావు, కొట్టు సత్యనారాయణ, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ సారథి - పేదల పెన్నిధి జగనన్న అంటున్న అవంతి



భీమిలి నియోజకవర్గం – ఆనందపురం మండలం – గొట్టివల్లి పంచాయతీ (వెంకటాపురం) సచివాలయం కోడ్ (10390278) – 23-11-2023 – లక్ష్మి వారంరాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో భీమిలి నియోజక వర్గం లో గల ఆనందపురం మండలం గొట్టిపల్లి పంచాయతీ లో గల వెంకటాపురం లో రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పర్యటన లో అవంతి శ్రీనివాసరావు గారు పాల్గోవడం జరిగింది.పర్యటనకు విచ్చేసిన అవంతి శ్రీనివాసరావు భీమిలి నియోజకవర్గం యూత్ ప్రెసిడెంట్ ఇల్లాపు వెంకట్ జగన్ ఆధ్వర్యం లో బాణా సంచా మోతలతో – డీజే మ్యూజిక్ లతో – అడుగడుగునా పూల వర్షం తో – కోలాటం ఆట పాటలతో అడగడుగునా సాదర స్వాగతం పలకడం పర్యటన లో బాగంగా గొట్టివల్లి పంచాయతీ లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం – గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ జే.జే.యమ్ నిదులు అంచనా విలువ 16.10 లక్షలు రూ ఇంటింటి కొళాయిలు నిర్మాణం కై అవంతి చేతులు మీదుగా శంకు స్థాపన చేసి గొట్టిపల్లి పంచాయతీ లో రెండవ రోజు (8 కస్టర్లు) లలో 572 ఇళ్ళు గడప గడపకు వెళ్ళి ప్రజలు కు ఈ నాలుగు ఏళ్ళలో వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలన పై ప్రజలు కు వివరించి ప్రచారం చేస్తూ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన పై అవంతి ప్రజలు అబిప్రాయం అడగగా వాలంటీర్లు సచివాలయం సిబ్బంది ద్వారా లంచం లేకుండా నేరుగా పథకాలు అందించడం ప్రభుత్వ అధికారులు మా వద్దకే రావడం చాలా బాగుందని మరల ముఖ్యమంత్రి గా జగన్ గారు నియోజకవర్గం లో యంయల్ఏ గా మీరే రావాలని సంతోషం తో వారి అభిప్రాయం తెలుసుకొని ప్రజలతో అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ నాలుగు ఏళ్ళలో కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా మీకు సంక్షేమ పథకాలు అందించిన వైసిపి ప్రభుత్వ పాలన మీకు నచ్చి మళ్ళీ ముఖ్యమంత్రి గా జగన్ మోహన్ రెడ్డి కావాలి అనుకుంటే ఫ్యాన్ గుర్తు పై ఓటేసి గెలిపించాలని కాదని వేరొక పార్టీ కి ఓటేస్తే గతంలో మాదిరిగా ప్రతీ చిన్న పథకం కి ప్రభుత్వ కార్యాలయాలు అదికారులు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగే పరిస్థితి ఏర్పడుతుందని,అంతేకాక ఈరోజు మీకు నేరుగా అందే సంక్షేమ పథకాలు తీసేసే పరిస్థితి నెలకొంటుంది.గతంలో ఏ ప్రభుత్వాలు కూడా బడుగు బలహీనుల వర్గాల వారిని కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తే వైసిపి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రం బ్యాక్ బోన్ వారిగా చూడటమే కాక అన్నింటిలో సముచిత స్థానం కల్పించి వారిని అభివృద్ధి పథంలో నడపడం జరిగిందని మళ్ళీ ఆయన వస్తే మరిన్ని మంచి సేవలు అందిస్తారని అందుకు మీరు రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి రాష్ట్రం జగనన్న ను భీమిలి లో నన్ను గెలిపించాలని కోరారులి

# బాలిక నిష్పత్తిని పెంచుదాం: జిల్లా మాస్ మీడియా అధికారిని డి.భారతి



బద్వేలు, నవంబర్ 23: ప్రతి సంవత్సరం బాలికల నిష్పత్తి తగ్గిపోతుందని బాలికల నిష్పత్తిని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా మాస్ మీడియా ఎక్సటెన్స్ డి భారతి పేర్కొన్నారు. బాలికల నిష్పత్తి తక్కువగా ఉండటం వలన బద్వేల్ మున్సిపాలిటీ మరియు బద్వేల్ రూరల్ మండలం ఏ ఎన్. యం, సి. హెచ్, ఓ, ఆశలు కు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ జై వినయ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం బద్వేల్ ఎన్జీవో హెూం లో లింగ వివక్షంపై అవగాహన కార్యక్రమంజరిగింది, ఈ కార్యక్రమం జిల్లా మాస్ మీడియా ఎక్స టిన్స్ ఆఫీసర్ డి భారతి మాట్లాడుతూ ఆడైనా మగైనా ఇద్దరు సమానుల ఏదైనా ప్రైవేట్ హాస్పిటల్ లో లింగ నిర్ధారణ జరిగినట్లయితే తెలిపినట్లైతే వారి కఠిన చర్యలు తీసుకొనబడునని, తెలియజేశారు.

ఆడపిల్లలనుపుట్టనిద్దాం ఆడపిల్లను ఎదగనిద్దాం అనే నినాదంతో ప్రభుత్వం వారు ఎన్నో పథకాలు ఆడపిల్లల కోసం ప్రవేశ పెట్టినారు అని అన్నారు.అందులో ముఖ్యంగా ఆడపిల్లలను చదివిద్దాం ఆడపిల్లలను రక్షిద్దాం అనే కార్యక్రమాలు ప్రవేశపెట్టినారుని అని పేర్కొనడమైనది, ఈ కార్యక్రమం లో డాక్టర్ జె. వినాయకుమారు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్రావతి, హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్య, హెల్త్ సూపెర్వైసోర్ కె. వెంకటమ్మ, జిల్లా హెల్త్ ఎడ్యుకేటిర్ పి. మలయ్య, మరియకుమారి, మోనిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలు సురేంద్ర నగర్ కోటవీధి గాంధీ నగర్ తొట్టి గారి పల్లె జనార్ధన్, శ్రీరాములయ్య, మరియు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ఏఎన్ఎమ్స్, ఆశాలు పాల్గొనడం అయినది.


నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకుంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలకు మీ కలం ద్వారా
ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం...?
మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి....
జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా, మండలాల వారీగా విలేకరులను ఆహ్వానిస్తుంది
అర్హత : నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే సత్తా ఉండాలి
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి..:
సెల్ : 8886022523, 9000621111,9848725373

కావలెను
స్నేహ గ్రూప్, హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని
ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

Serves Members Serves People Connects Members
SNEHA CLUB
Pay Back to Society... Not to criticise any one...
All the donation to SNEHACLUB are exempted fromincome tax under section 80G of income tax act, 1961
Join & Support
Let this MISSION reach to the ROOTS of the SOCIETY for extending MUTUAL HELP
WE DARE ... to achieve what we wish
WE CARE ... to support us
Contact: 7416358036

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన దినపత్రికలో
మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ల క్లాసిఫైడ్ యాడ్ రూ. 5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

SNEHA MACS LTD Ph : 7660027682
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువుకు, పెళ్ళికోసం కానుకగా
5 సం.ల ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 12% వడ్డీ
గత 20 సం॥లుగా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.NO. NO. 6-2-19/3/12, 3rd Floor, Doulat Plaza, Lakdikapool, Hyderabad, Telangana.
Email : snehamacsltd@gmail.com

స్నేహ పెండ్లిపిలుపు
స్నేహ మ్యారేజ్ బ్యూరో
వివరాలకు :
https://snehapellipilupu.com/
9154958315

SNEHA MACS LTD Ph : 040-23233989
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
Regd. No. TS/ DCO/HYD/MACS/2017?314 Dt 30th May 2017
స్నేహ పెన్షన్ స్కీమ్
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
01 జనవరి 2021 నుండి 7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును
సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును
మీ డిపాజిట్ లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55,000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/-
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువకు, పెళ్ళికోసం కానుకగా
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
డాక్టర్ కె. శివభాగ్యారావు IRS, VRS చైర్మన్
ఎస్. రామకృష్ణ మ్యాక్స్ ప్రెసిడెంట్, సెల్ : 9133312134

bahujan bazaar
మీరు కోరుకున్న పుస్తకాలు / ప్రొడక్ట్స్ మీ ఇంటికి వద్దకే చేర్చే ఆన్లైన్ షాపింగ్
To Order Visit : www.bahujanbazaar.in
Contact No. : 8886022523

# అనాధ ముస్లిం బాలికపై అమానుష ఘటనకు నిరసన తెలిపిన ఎంఐఎం




పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 23 ప్రజాపాలన ప్రతినిధి: అనాధ ముస్లిం బాలికపై జరిగిన అమానుష ఘటన చేసిన నిందితుడను వెంటనే అరెస్ట్ చేయాలని ఎంఐఎం పార్టీ నాయకులు మస్తాన్ వలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారంఉమ్మడి అనంతపురం గోరంట్ల లో అనాధ ముస్లిం బాలిక పై జరిగిన అమానుష ఘటనకు నిరసన గా నరసరావుపేట మార్కెట్ సెంటర్ లో ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా,, ఈ సందర్భంగా ఎంఐఎం పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ వలి మాట్లాడుతూ న్యాయని కాపాడే న్యాయవాదుల వృత్తి ఉండి ఇలాంటి నీచమైన పనులు చేయటం చూస్తూ ఉంటే అసలు వీళ్ళు మనుషులేనా అని అన్నారు 11సంవత్సరల ఒక అనాధ ముస్లిం బాలిక పై సభ్యసమాజం తలదించుకునే విధంగా నాలుగు రోజుల పాటు బాత్ రూమ్ లో బంధించి చిత్ర హింశాలకు గురించి చేసి మానవత్వనీకే మచ్చ తెచ్చిన ఇలాంటి వారికీ న్యాయవాద వృత్తికే కలంకం వీరిని న్యాయవాదా పట్టాలను రద్దు చేయాలనీ ప్రభుత్వనికి డిమాండ్ చేశారు రాష్ట్రం లో మహిళా కమిషన్ చైర్మన్ వున్నారా లేరా ఇంత నీచమైన ఘటన జరిగిన ఎందుకు మౌనం గా వున్నారు అనేది ముస్లింలు ఆలోచించాలని కోరారు ముస్లిం ల పక్షపాతి అంటే ఇదేనా అని అన్నారు ఒక ఆడబిడ్డ కు అన్యాయం జరిగితే బుల్లెట్ కంటే ముందు వుంటారు మా అన్న జగన్ గారు అని అన మంత్రి రోజా గారు ఈ అనాధ బాలిక పై జరిగినా నీచమైన సంఘటన మీ కళ్ళకు కనపడలేద లేకపోతే మీ కళ్ళు మూసుకొని పోయినాయి, అని ఆవేదన వ్యక్తపార్చారు, నా %ాజ%, నా %ాు% నా %దీజ% నా మైనారిటీ అనే సీఎం ఒక అనాధ బాలిక పై అమానుష, ఘటన జరిగి నాలుగు రోజులు అవుతున్న మీరు ఎందుకు స్పందించలేదు నేను నా ముస్లిం లకు రక్షణ గా ఉంటాను అంటే ఇదేనా మీ రక్షణ, ఇదేనా మీ పరిపాలన రాష్ట్రం అనేకమంది ముస్లిం లు బలై పోతున్న మీరు పట్టించుకోకపోవటం దారుణం అని అన్నారు రాబోయే రోజులలో మీరు వీటి పై సమాధానం చెప్పాల్సి వస్తుంది అని తెలిపారు, సరైన సమయంలో మీకు కూడా మా ముస్లిం లు ఓటు ద్వారా బుద్ది చెప్పే రోజులు దగ్గర పడాయి అని తెలిపారు ఇప్పటికైనా మహిళా కమిషన్ చైర్మన్ రాష్ట్రం లో ఉంటే బాధ్యత కుటుంబనికి న్యాయం చేయాలని, ఆ అనాధ బాలిక ను మెరుగైన వైద్యం అందించాలని, ఆ బాలిక సంరక్షణ బాధ్యత ప్రభుత్వం తీసుకొని, ఆ బాలిక ను ప్రభుత్వం ఎసగేసియా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వని డిమాండ్ చేశారు లేనిపక్షంలో వైస్సార్ సీపీ ఓటమి కి ప్రధాన కారకులం మా ముస్లిం నమాజవే అవుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమం లో ఎంఐఎం పార్టీ నాయకులుమస్తాన్ వలి, దరియా వలి, మౌలాలి, కరీముల్లా, కరీం, సుభాని , ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ అంశాన్ని వెనక్కి తీసుకోవాలి

**మాల మహానాడు వ్యవస్థాపక కార్యదర్శి గోపాల్ రావు డిమాండ్**



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 23 : రాష్ట్ర ఎన్నికల సభలో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ..ఎస్సీ వర్గీకరణ అమలకు కట్టుబడి ఉన్నామని, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ కు ఇచ్చిన హామీని వెనక్కి తీసుకోవాలని ఉమ్మడి రాష్ట్రాల మాల మహానాడు వ్యవస్థాపక కార్యదర్శి భాగం.గోపాలరావు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎస్సీ వర్గీకరణ ముగిసిన అధ్యయనమని, గతంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ చేసి తర్వాత ఎన్నికలలో భారీ మూల్యం చెల్లించరని తెలిపారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చినేటికీ 76 సంవత్సరాల వచ్చిన దళితులపై హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయి. దీనిపై పాలకులు చట్టాలు ప్రతిష్టంగా అమలు చేయమని ఈ సందర్భంగా అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రైవేటీకరణ చేసి దేశంలో ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్ లేకుండా తీవ్ర అన్యాన్ని చేస్తున్నారని ఆరోపణ చేశారు.ప్రైవేట్ రంగ సంస్థల్లో కూడా ఎస్సీ ఎస్టీలకు జనాభా ప్రాతిపదిక పైన రిజర్వేషన్ కల్పించాలని తెలిపారు.సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ చెల్లనేరాదని తీర్పించరని పాలకులు అది గ్రహించాలన్నారు.కృష్ణ మాదిగ కేంద్ర రాష్ట్రాల లో పాలకులు చేసిన దోపిడీలపై పోరాటం చేయాలి తప్ప సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడి ఉన్న మాలలపై కాదన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఎమ్మార్పీఎస్ కి ఇచ్చిన హామీను వెనక్కి తీసుకోవాలని లేని పక్షాన వచ్చే ఎన్నికలలో మాల సామాజిక వర్గమంతా ఏకమై తగిన బుద్ధి చెప్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జాతీయ సభ్యులు భాగమలక్ష్మి, దళిత సంఘాల నాయకులుమామిడి శివ,కొట్యాడ ఈశ్వర్ వీర కుమార్,పాలేటి వరప్రసాద్,బోని ఆడిరాజు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు గ్యారెంటీతో ప్రజాసంక్షేమం.



భీమవరం, నవంబర్ 23 (ప్రజాపాలన ప్రతినిధి) : భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని11వ వార్డు గునుపూడిలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో భీమవరం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్, ప.గో.జిల్లా తెదేపా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మీ పాల్గొని మాట్లాడుతు వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో అప్పుల భారంతో అభివృద్ధి, సంక్షేమం కుంటిపడిందని విమర్శించారు. రానున్న ఎన్నికలలో చంద్రబాబు విజయం సాధించి ముఖ్యమంత్రిగా భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలతో ప్రజా సంక్షేమానికి కృషి చేస్తారని అన్నారు. క్లస్టర్ ఇంచార్జ ఎద్దు ఏసుపాదం మాట్లాడుతూ తన క్లస్టర్ పరిధిలోని బూత్ ఇన్చార్జిలతో బాబు ష్యూరిటీ భవిష్యత్తు కు గ్యారెంటీ సంక్షేమ పథకాల లబ్ధిదారులను నమోదు చేసి వారికి ధ్రువపత్రాలను అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జులు మాదాసు కనకదుర్గ, నేదునూరి గంగాధర్ తిలక్, బండి రాజేష్, యలమంచిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ప్రైవేటీకరణకు నిరసనగా సిఐటియు ధర్నా




నరసాపురం, నవంబర్ 23 (ప్రజాపాలన ప్రతినిధి) : రైల్వేల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో గురువారం స్థానిక రైల్వే స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. రైల్వే ప్రైవేటీకరణ వద్దు, ప్రభుత్వరంగ ఆస్తులను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయొద్దు, బిజెపి మోడీ కార్పొరేట్ ఆర్థిక విధానాలు నశించాలి అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐ టియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ లక్షల కోట్ల విలువైన రైల్వే ఆస్తులను అప్పనంగా కార్పొరేట్లకు కట్టబెట్టాలని బిజెపి ప్రభుత్వం పూనుకుందని అన్నారు. 4 వందల రైల్వే స్టేషన్లను, 90 ప్రయాణికుల రైళ్లను, 14 వేల రైల్వే ట్రాకులను, కొంకణ్ రైల్వేలో 740 కిలోమీటర్లు, 15 రైల్వే స్టేడియంలను, ఎంపిక చేయబడిన 265 రైల్వే కాలనీలను మరియు 300 గూడ్స్ షెడ్లను, నాలుగు పర్వత ప్రాంత రైల్వేలు మొత్తంగా 1,52,496 కోట్ల విలువైన రైల్వే ఆస్తులను నగదీకరణ కోసం ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టాలని మోడీ ప్రభుత్వం కంకణం కట్టుకుందని ఆయన విమర్శించారు. రైల్వే స్టేషన్ల చుట్టూ ఉండే స్థలాలను ఆదానీ, అంబానీలకు నామ మాత్రపు లీజుకు కట్టబెట్టేందుకు సిద్ధమయ్యారని భారత దేశ ప్రజల ఆస్తి అయిన రైల్వే సంస్థను విచ్చల విడిగా రైల్వే ప్రైవేటీకరణ అమలుచేస్తూ రైల్వే వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వ విధానాలను ప్రజానీకం ఖండించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే రైల్వే ప్రైవేటీకరణను ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు తెలగంశెట్టి సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కవురు పెద్దిరాజు, సిఐటియు నాయకులు పొన్నాడ రాము, పొగాకు నారాయణరావు, నోముల కొండ, పున్నాని అప్పలనాయుడు, చేతి వృత్తుల సంఘం నాయకులు కె .నరేష్, వాసా రామలింగం, కోడి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## భూకబ్జాదారుల ఆటలు కట్టించే నాధుడే లేడా ?



బద్వేల్ ప్రజాపాలన ప్రతినిధితాలూకాలో భూకబ్జాదారుల ఆటలు కట్టించే నాధుడే లేడా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యనిర్వ కార్యదర్శి పడిగే వెంకటరమణ డిమాండ్ చేశారు గురువారం నాడు ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ బద్వేలు నియోజక వర్గంలో ఏడు మండలాలు ఉంటే ఏడు మండలాల సైతం ఎక్కడ ప్రభుత్వ భూమి ఉన్న ఆగ మేఘాల మీద గద్దల వాలి చేసుకుని కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారని అధికారులు పాలక పక్షం పూర్తిగా విఫలమయ్యారని అన్నారు పేదలకు పెంచాల్సిన భూముల సైతం ఆక్రమణకు గురవుతుంటే చూస్తూ ఉన్నారే గాని వాటిపై చర్యలు తీసుకున్న దాఖలు లేవని ఆయన అన్నారు నామకే వాసిగా అసైన్మెంట్ కమిటీ అంటూ పూరించారని అసైన్మెంట్ కమిటీ ద్వారా పేదలకు జరిగింది ఏమీ లేదని ఆయన అన్నారు కాశీనాయన మొదలుకొని బి కోడూరు బద్వేలు గోపవరం అట్లూరు మండలాలలో బంజరు భూములు ఉన్నప్పటికీ వాటిని పేదలకు పంచకపోగా ధనికులకు వైసీపీ నాయకులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఎస్సీ రిజర్వుడు స్థానంలో పేదలకు న్యాయం జరిగేది ఎక్కడ అని ఆయన ప్రశ్నించారు బద్వేల్ ఆర్ డి ఓ ఆఫీస్ కు దగ్గరలో ఇలాంటి అన్యాయాలు అక్రమాలు జరుగుతున్న అధికారులు చోద్యం చూస్తున్నారే గాని వాటిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని విమర్శించారు అసైన్మెంట్ కమిటీ పేదలకు బంజర భూములను దక్కుతుందని ఎంతో ఆశగా ఎదురుచూసిన దళితులకు మొండిచేయి చూపించడం దుర్మార్గమైన చర్యని అన్నారు ప్రభుత్వ మాత్రం పేదల పక్షాన అనుకున్నామని పేదలకు భూ పంపిణీ కార్యక్రమం ఉంటుందని ప్రగల్బాల పలికారు గాని ఎక్కడ బంజరు భూములు పంపిణీ కార్యక్రమం జరగలేదని అన్నారు ఇదే కార్యక్రమాన్ని కొనసాగితే దళితుల ఆగ్రహానికి ప్రభుత్వం ఆయన హెచ్చరించారు పేదలుగానే మిగిలిపోతున్నారని వెనుకులు మాత్రం బంజరు భూములు సోహ చేస్తూ కోట్లాది రూపాయలు అర్జించడం దైవంగా పెట్టుకున్నారని ఈ వైనాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాల్సి ఉంటుందని అన్నారు ముఖ్యంగా మడకలవారిపల్లె రెవెన్యూ పొలం 954 సర్వే నెంబర్లు ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతున్న అధికారులు చూసి చూడనట్టు ఉన్నారే గాని వాటిపైన చర్యలు తీసుకున్న దాఖలు లేవని విమర్శించారు

## గణిత ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 23:విశాఖ జిల్లా ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులకు (ఎల్. ఐ. పి )లర్నింగ్ ఇంప్రూమెంట్ ప్రోగ్రాం శిక్షణ తరగతులు నిర్వహించారుఆనందపురం, పద్మనాభం మండలంలో గణిత ఉపాధ్యాయులకు తరగతి గదిలో సరళమైన రీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగాబోధించేందుకు రెండు రోజులు పాటుశిక్షణ తరగతులను నిర్వహించారుమొదటి రోజు గురువారం ఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ స్థానిక ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ శిక్షణ తరగతుల్లో తెలుసుకున్న అంశాలను తరగతి గదిలో అమలపర్చిఉత్తీర్ణత శాతం పెంపొందించాలన్నారుఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ లు శ్రీమతి కేజీయా, కే. శ్రీనివాసరావు సిఆర్పి శివాజీ , ఆనందపురం, పద్మనాభం మండలాల గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## వరికుంట్ల గ్రామంలో అయ్యప్ప స్వామి గ్రామోత్సవం



కాశి నాయన మండలం ప్రజాపాలన ప్రతినిధి:వరికుంట్ల గ్రామంలో అయ్యప్ప స్వామి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమానికి కాశినాయన మండలం కలసపాడు మండలం నుంచి అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది, గ్రామస్థులు కలిసి సాంస్కృతి కార్యక్రమాలు జరుపుకోవడం జరిగింది కులుకు భజన నరసరావుపేట వారి చే డప్పుల వాయిద్యం జరిగినది ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనడం జరిగింది,

## విజయవాడలో ఈనెల 27 , 28 తేదీలలో జరిగే మహాధర్నాను విజయవంతం చేయండి




పల్నాడు జిల్లా . నరసరావుపేట. నవంబర్ 23 (ప్రజాపాలన ప్రతినిధి. ): పల్నాడు జిల్లా నరసరావుపేట ఏఐటియుసి కార్యాలయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల నవంబరు 27, 28 తేదీలలో కార్మిక సంఘాల, రైతు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విజయవాడలో రెండు రోజులపాటు జింఖానా గ్రౌండ్లోజరిగే రాష్ట్రవ్యాప్త మహాధర్నాలో మన పల్నాడు జిల్లా నుండి ఏఐటీయూసీ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకేఐఎస్) రైతులు, కార్మికులు కార్యకర్తలందరూ తప్పనిసరిగా విజయవాడలో జరిగే రెండు రోజుల మహా ధర్నాకు హాజరై ధర్నా ను జయప్రదం చేయవలసిందిగా కోరుతు విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్ ఏఐటియుసి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వూలవలపూది రాము ఏఐటీయూసీ జిల్లాగౌరవ అధ్యక్షులు భూదాల శ్రీనివాసరావు జిల్లా నాయకులు ఉప్పలపాటి రంగయ్య దాసరి వరహాలు జమ్మల వెంకటేశ్వర్లు పిన్నబోయిన వెంకటేశ్వర్లు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు..

## ప్రజలలోకి ఉమ్మడిగా తెదేపా, జనసేన నేతలు



ఉండి, నవంబర్ 23 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం, జనసేన పార్టీల పొత్తుల భాగంగా ఆయా పార్టీల ఆదేశాల మేరకు ఉండి నియోజకవర్గంలోని శృంగవృక్షం గ్రామంలో గురువారం తెలుగుదేశం, జనసేన పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో జనంలోకి జనసేన, భవిష్యత్తుకి గ్యారెంటీ బాబు ష్యూరిటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే మంతెన రామరాజు, జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తిగ నాగరాజులు పాల్గొని ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలతో కలిసి ఉమ్మడిగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలోని ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను ఆరా తీశారు. తెదేపా, జనసేన పార్టీల ఉమ్మడి మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో జనసేన, తెలుగుదేశం పార్టీల అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉండి నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఐ గా కె.రోశయ్య ఉద్యోగ బాధ్యతలు స్వీకరణ



పల్నాడు జిల్లా .నరసరావుపేట. నవంబర్ 23 (ప్రజా పాలన ప్రతినిధి) : నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా కె రోశయ్య గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన నల్లపాడు ఎస్ ఐ గా పనిచేసన్తా బదిలీ పై నరసరావుపేట రూరల్ స్టేషన్ కి వచ్చారు. గతంలో కె, రోశయ్య నరసరావుపేట రూరల్ స్టేషన్ లో ఎస్సైగా పనిచేశారు ప్రస్తుతం ఇక్కడ ఎస్ ఐ గా పనిచేస్తున్న బాల నాగిరెడ్డి బదిలీ పై నరసరావుపేట డియస్ బి కి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన రోశయ్య ని పలువురు పోలీసులు కలిసి అభినందనలు తెలిపారు. రానున్న ఎన్నికల సందర్భంగా నరసరావుపేట రూరల్ పరిధిలోని అన్ని గ్రామాల్లో గొడవలు జరగకుండా కట్టుదిట్టమైన దిట్టమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. రూరల్ ప్రాంతంలో ప్రశాంత వాతావరణం నెలకొందేందుకు కృషి చేస్తానని రోశయ్య తెలిపారు.


## రోజా న్యాయపోరాటం

విజయవాడ, నవంబర్ 23, : ఏపీ మంత్రి ఆర్కే రోజా న్యాయపోరాటానికి దిగారు. తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేసుకున్న నాయంకులం, జర్నలిస్టులపై ఏకంగా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తన పరువుకు భంగం కలిగించారని ఆరోపిస్తూ రోజా న్యాయపోరాటానికి దిగడం విశేషం. మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, నగిరి టిడిపి ఇంచార్జ్ గాలి భాను ప్రకాష్, మరో ఎల్లో మీడియా జర్నలిస్టుపై నగిరి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఇది రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. కొద్దిరోజుల కిందట మాజీమంత్రి బండారు సత్యనారాయణమూర్తి మంత్రి రోజాపై వ్యక్తిగత కామెంట్స్ చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలు రాజకీయ దుమారానికి దారి తీసాయి. పలువురు రాజకీయ,సినీ ప్రముఖుల సైతం స్పందించారు. ఏపీ పోలీసుల స్పందించి బండారు సత్యనారాయణమూర్తి పై కేసు నమోదు చేశారు. అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. అయితే అప్పట్లో బండారు సత్యనారాయణమూర్తికి బెయిల్ లభించింది. ఆ సందర్భంలో మంత్రి రోజా కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయపోరాటం చేస్తానని చెప్పుకొచ్చారు. ఇప్పుడు ఏకంగా కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం విశేషం. మంత్రి రోజాపై బండారు సత్యనారాయణమూర్తి అనుచిత వ్యాఖ్యలు చేశారు. దానిని బలపరుస్తూ ఇల్లు మీడియా జర్నలిస్టు సైతం అదే రకమైన కామెంట్స్ చేయడం అప్పట్లో పెను దుమారానికి దారితీసింది. ఒక పద్ధతి ప్రకారం రోజాను నియంత్రించడానికివ్యక్తిగతంగా టార్గెట్ చేసినట్లు అప్పట్లో కామెంట్స్ వినిపించాయి. అందుకే తనపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని కోర్టుకీడ్చి.. చట్ట ప్రకారం శిక్ష పడే వరకు విశ్రమించనని రోజా హెచ్చరించారు. అందుకు తగ్గట్టుగానే న్యాయస్థానాన్ని ఆశ్రయించి.. తనపై కామెంట్స్ చేసే వారికి గట్టి హెచ్చరికలే పంపారు. రోజా ప్రాతినిధ్యం వహిస్తున్న నగిరిలోని కోర్టులో క్రిమినల్ డెఫిమేషన్ పిటిషన్ వేశారు. తన వ్యక్తిత్వాన్ని కించపరిచారని.. పరువుకు భంగం కలిగేలా మాట్లాడరని పిటిషన్లు పేర్కొన్నారు. కోర్టు ఈ పిటిషన్ విచారణకు స్వీకరించింది. అయితే కేవలం ముగ్గురిపైనేఆమె పిటిషన్ దాఖలు చేయడం విశేషం. అయితే ఇదే సమయంలో రోజా రాజకీయ ప్రత్యర్థులపై చేసిన విమర్శల మాటేమిటి అన్న ప్రశ్న టిడిపి, జనసేన శ్రేణుల నుంచి వ్యక్తమవుతోంది. చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ పై చాలా రకాల వ్యాఖ్యలు చేశారని.. వాటి మాటేమిటి అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. అయితే రోజా పరువు నష్టం దావా పిటీషన్ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో చూడాలి.



## ప్రచారం చేయనున్న నారా రోహిత్

తిరుపతి, నవంబర్ 23, :నారా రోహిత్.. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తమ్ముడు రామ్మూర్తి నాయుడు తనయుడు. అంటే చంద్రబాబు నాయుడుకు కుమారుడి వరుస. సినిమాల్లో నారా రోహిత్ తన టాలెంట్‌తో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. రోహిత్ సినిమాలు అంత సూపర్ డూపర్ హిట్ కాకపోయినా ఫ్యామిలీ హీరోగా అందరి మన్నలను అందుకున్నారు. ఇకపోతే నారా వారి కుటుంబం అంటే తెలుగుదేశం కుటుంబం అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఒకవైపు సినిమాలతో బిజీగా ఉంటూనే మరోవైపు రాజకీయాల్లో సైతం దూకుడుగా ఉంటారు నారా రోహిత్. ఏ ఎన్నికలు వచ్చినా టీడీపీ తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. అంతేకాదు పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు తానున్నానంటూ ముందుకు వస్తారు. అంతేకాదు తన పెదనాన్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై విమర్శలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తుంటారు. అలాగే పెద్దమ్మ నారా భువనేశ్వరి జోలికి ఎవరైనా వస్తే వదిలిపెట్టరు. ఇక సోదరుడు నారా లోకేశ్ ఏ కార్యక్రమం చేసినా లక్ష్మణుడి మాదిరిగా వెన్నంటి నిలుస్తారు. ఇవన్నీ ఒక ఎత్తైతే నిత్యం రాజకీయాలపై అవగాహన పెంచుకుంటారు నారా రోహిత్. రాజకీయాల్లో ఏం జరుగుతుంది.. ఎలా స్పందించాలనేది రోహిత్‌కు బాగా తెలుసు. అసెంబ్లీలో నారా భువనేశ్వరిపై వైసీపీ ఎమ్మెల్యే చేసిన ఆరోపణల నేపథ్యంలో రోహిత్ ఘాటుగా స్పందించారు. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదన్న విషయాన్ని ఈ వికృత క్రీడల వెనుక సూత్రధారి గుర్తుపెట్టుకోవాలంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఇకపోతే జూనియర్ ఎన్టీఆర్ రావాలి రావాలి అంటూ అభిమానులు నినాదాలు చేస్తున్నప్పుడు ఆచి తూచి స్పందించారు. తారక్ ఖచ్చితంగా రాజకీయాల్లోకి వస్తారని చెప్పుకొచ్చారు. పార్టీకి అవసరమైనప్పుడు జూనియర్ ఎన్టీఆర్ ముఖ్యపాత్ర పోషిస్తారని వెల్లడించి వారిని శాంతింపజేశారు. అలాగే చంద్రబాబు నాయుడుకు జైల్లో అనారోగ్యంగా ఉన్నప్పుడు వైద్యం అందడంలేదన్న అంశంపైనా ఘాటుగా ప్రశ్నించారు. మరోవైపు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపైనా స్పందించిన సంగతి తెలిసిందే. ఇలా కుటుంబంపై మక్కువ.. తెలుగుదేశం పార్టీ అంటే విపరీతమైన అభిమానంతోపాటు రాష్ట్ర రాజకీయాలపట్ల అవగాహన కలిగిన వ్యక్తి నారా రోహిత్. ఈ నేపథ్యంలో నారా రోహిత్‌ను టీడీపీ త్వరలోనే స్టార్ కాంపైనర్‌గా ప్రకటించబోతుందని పార్టీ వర్గాల నుంచి సమాచారం అందుతుంది. అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష నేత చంద్రబాబు కుటుంబ సభ్యులపై వైసీపీ ఎమ్మెల్యేలు తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ అంశంలోనూ నారా రోహిత్ స్పందించారు. అసెంబ్లీ చర్చల్లో కుటుంబ సభ్యుల ప్రస్తావన తీసుకొచ్చి అసభ్యంగా మాట్లాడటం క్షమార్హం కాదంటూ ఘాటుగా హెచ్చరించారు. శిశుపాలుడి వంద తప్పులు పూర్తైనట్లు, వైసీపీ వంద తప్పులు పూర్తయ్యాయంటూ మండిపడ్డారు. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదన్న విషయాన్ని ఈ వికృత క్రీడల వెనుక సూత్రధారి గుర్తుపెట్టుకోవాలని హితువు పలికారు. ప్రతి ఒక్క తెలుగుదేశం సైనికుడు వైసీపీ దుశ్శాసనుల భరతం పడతారని వార్నింగ్ ఇచ్చారు. చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరిని అసభ్య పదజాలంతో దూషించటం గ్బాంతికరమని విచారం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీలో జూనియర్ ఎన్టీఆర్ రోల్‌పైనా నారా రోహిత్ ఇటీవలే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో వైసీపీ డెఫెన్స్‌లో పడిందని చెప్పుకొచ్చారు. వరుస పరాభవాలతో ఏం చేయాలో తెలియక పుంజుకుంటున్న టీడీపీపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. యువత రాజకీయాల్లోకి రావాల్సిన సమయం ఆసన్నమైందని రోహిత్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ పొలిటికల్ ఎంట్రీపై అభిమానులు ప్రశ్నించారు. తారక్ పొలిటికల్ ఎంట్రీపై రోహిత్ కీలక వ్యాఖ్యలు చేశారు. తారక్ ఖచ్చితంగా రాజకీయాల్లోకి వస్తారని చెప్పుకొచ్చారు. పార్టీకి అవసరమైనప్పుడు జూనియర్ ఎన్టీఆర్ ముఖ్యపాత్ర పోషిస్తారని తెలిపారు. తారక్ సేవలను పార్టీ ఖచ్చితంగా వినియోగించుకుంటుందని అందుకు సమయం సందర్భం రావాలని నారా రోహిత్ వెల్లడించారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సాగుతున్న పోరాటంలో నేను సైతం అంటూ నారా రోహిత్ వారికి మద్దతు తెలిపారు. 'విశాఖ ఉక్కు ఆంధ్రుడి హక్కు' అని నినదిద్దామని ఆంధ్రులకు పిలుపునిచ్చారు నారా రోహిత్. త్యాగాల కొలిమి నుంచి ఉద్భవించిన విశాఖ ఉక్కు పరిశ్రమ స్థాపనకు.. ఆంధ్రులు 22వేల ఎకరాలు రాసిచ్చారని...64 గ్రామాలను ఆనందంగా ఇచ్చేశారని.. 32 మంది తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేశారని ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఉక్కు కర్మాగారం ఉనికే ప్రమాదంలో పడుతోందని.. 'ఆంధ్రుడా మేలుకో' అంటూ పిలుపునిచ్చారు. 60వ దశాబ్ధంలో పోరాడి సాధించుకున్న పరిశ్రమ, 21వ శతాబ్ధంలో ప్రమాదంలో పడటం బాధ కలిగించే విషయమన్నారు. 50ఏళ్లకు పైబడిగా కార్మికులు తమ శ్రమ, శ్వేదంతో అభివృద్ధి చేసిన కర్మాగారాన్ని ప్రైవేటుపరం చేయడమే మనం సాధించిన అభివృద్ధా? అని నారా రోహిత్ ప్రశ్నించారు. రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో తన పెదనాన్న నారా చంద్రబాబు నాయుడు అనారోగ్యంపై నారా రోహిత్ ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. చంద్రబాబు ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయలేక భౌతికంగా వైసీపీ ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందని ఆరోపించారు. 14ఏళ్ల ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవలందించిన చంద్రబాబు పట్ల జగన్ సర్కార్ వ్యవహరిస్తున్న తీరు అమానుషం అన్నారు. తన రాజకీయ జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేసిన చంద్రబాబును అరెస్ట్ చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని మండిపడ్డారు. కక్షపూరితంగా అక్రమ కేసులు బనాయించి చంద్రబాబును జైల్లో నిర్బంధించారని ఆరోపించారు. చంద్రబాబు జైలులో డీహైడ్రేషన్‌తో బాధపడుతున్నారని... తక్షణ వైద్యం అందించాలని వైద్యులు చెప్తున్నా ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని చూస్తే వారి రాక్షస పోకడలు స్పష్టంగా ప్రజలకు అర్థమవుతున్నాయి అని మండిపడ్డారు. చంద్రబాబు ప్రజల సంపద... ఆయన్ను ప్రజలే రక్షించుకుంటారని చెప్పుకొచ్చారు. మహోన్నత స్థాయి కలిగిన వ్యక్తిని ఇబ్బందులకు గురి చేస్తే సమాజం క్షమించదన్న విషయం గుర్తుంచుకోవాలి అని సూచించారు. ఇప్పటికైనా కక్షలు, కార్పణ్యాలు వీడి మనుషుల్లా వ్యవహరించి చంద్రబాబుకు అవసరమైన వైద్యం అందించాలని ఓ ప్రకటనలో హీరో నారా రోహిత్ డిమాండ్ చేశారు.



## ఇంజనీరింగ్ సర్టిఫికెట్స్ ఫర్ సేల్

గుంటూరు, నవంబర్ 23, : హాట్ కేకుల్లా అమ్ముడు పోతున్న ఇంజనీరిగ్ సర్టిఫికేట్లు.. ఎక్కడా అని అనుకుంటున్నారా..? ఎక్కడో కాదు పల్నాడు జిల్లా నర్సరావుపేటలోనే. ఎంత పకడ్భందిగా తయారు చేస్తున్నారంటే.. అమెరికా కాన్సులేట్ అధికారులు మాత్రమే గుర్తించగిగే స్థాయిలో ఈ నకిలీ సర్టిఫికేట్లను తయారు చేస్తున్నారు. మొత్తం మీద నకిలీ సర్టిఫికేట్లు తయారు చేస్తున్న వ్యక్తిని కేంద్రం క్రైం విభాగం పోలీసులు అరెస్ట్ చేశారు. ఏపీకి చెందిన హేమనాద్ అమెరికా వెళ్లేందుకు సిద్దమయ్యాడు. ఇందులో భాగంగానే చెన్నైలోని అమెరికా కాన్సులేట్ నుంచి వీసా కోసం పిలుపు వచ్చింది. దీంతో హేమనాథ్ చెన్నైలోని అమెరికా కాన్సులేట్ కార్యాలయానికి వచ్చాడు. వచ్చిన వెంటనే హేమనాథ్‌ను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. కాన్సులేట్ అధికారుల విచారణలో అసలు నిజం చెప్పేశాడు. బీటెక్ పూర్తి చేసినట్లు హేమనాధ్ కాన్సులేట్ అధికారులకు సమర్పించిన సర్టికేట్లు నకిలీవిగా గుర్తించారు. దీంతో అతన్ని అదుపులోకి తీసుకొని విచారించగా నర్సరావుపేటకు చెందిన హరిబాబు అనే వ్యక్తి తనకు ఇంజనీరింగ్ సర్టిఫికేట్లు తయారు చేసి ఇచ్చినట్లు చెప్పాడు. దీంతో కేంద్ర క్రైం విభాగం అధికారులకు చెన్నై కమిషనర్ కార్యాలయం నుంచి ఫిర్యాదు అందింది. నకిలీ సర్టిఫికేట్లకకు నర్సరావుపేట కేరాఫ్ అడ్రస్‌గా మారిందని భావించిన కేంద్ర క్రైం విభాగం అధికారులు రెండు రోజుల క్రితం నర్సరావుపేట వచ్చారు. నర్సరావుపేటకు చెందిన హరిబాబు ఎకో ఓవర్సీస్ కన్సల్టెన్సీ నిర్వహిస్తున్నాడు. డిగ్రీ పూర్తి చేసిన హరిబాబు విదేశాలకు వెళ్లాలనుకునే వారి కోసం నకిలీ సర్టిఫికేట్లు తయారు చేసి ఇస్తుంటాడు. ఇందుకోసం లక్షల్లో వారి వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తుంటాడు. నర్సరావుపేట వచ్చిన కేంద్ర క్రైం విభాగం డిప్యూటీ కమిషనర్ సెంథిల్ కుమార్ స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చి ఎకో ఓవర్సీస్ కన్సల్టెన్సీపై దాడి చేసి హరిబాబును అదుపులోకి తీసుకున్నారు. హరిబాబు కార్యాలయంలో విస్తృతంగా తనిఖీలు చేసి కంప్యూటర్, రెండు లక్షల రూపాయల నగదు, సెల్ ఫోన్, కొన్ని ఫేక్ సర్టిఫికేట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఇంకా దర్యాప్తు కొనసాగుతుందని కేంద్ర క్రైం విభాగం అధికారులు చెప్పారు. అయితే స్థానిక పోలీసులు, అధికారుల కళ్లుగప్పి గుట్టుచప్పుడు కాకుండా ఫేక్ సర్టిఫికేట్లు తయారు చేయడంపై స్థానికంగా కలకలం రేగింది. గతంలోనూ ప్రకాష్ నగర్‌లో ఫేక్ సర్టిఫికేట్లు తయారు చేస్తున్న ముఠాను స్థానిక పోలీసులు పట్టుకున్నారు. ఇదే తరహాలో మరోసారి ఫేక్ సర్టిఫికేట్లు బయట పడటంతో జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

## ములాయం సింగ్ యాదవ్ 84వ జన్మదిన వేడుకలు



కడప జిల్లా కాజీపేట ప్రజా పాలన ప్రతినిధి: సమాజవాది పార్టీ వ్యవస్థాపకులు , ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాజీ రక్షణ శాఖ మంత్రి ములాయం సింగ్ యాదవ్ 84వ జన్మదిన వేడుకలు సమాజవాది పార్టీ జిల్లా అధ్యక్షులు భవనాని వెంకట సుబ్బరాయుడు ఆదేశాల మేరకు బుధవారం మైదుకూరు నియోజకవర్గం లోని ఖాజీపేట మండలంలోగల పుల్లూరు గ్రామం లో సమాజవాది పార్టీ మైదుకూరు నియోజకవర్గం ఇంచార్జ్ మీసాల.నాగమునెయ్య జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎద్దుల రమేష్ ఆధ్వర్యంలో మూలయం సింగ్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో భాగంగా కేక్ కటింగ్ చేసి అందరికీ స్వీట్లు పంచిపెట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు సామాజిక కార్యక్రమాలతో పాటు పార్టీ బలోపేతానికి వారు తమ వంతు కృషి చేస్తామని పార్టీ బలోపేతం కోసం అవసరం వస్తే తమ ప్రాణాల సైతం ఫణంగా పెట్టైనా పోరాడుతామని వారు శపథం చేశారు

## జలజగడం...!





విజయవాడ, నవంబర్ 23, : కృష్ణా నదిపై ఉన్న జల విద్యుత్తు కేంద్రాల విషయంలో తెలంగాణ ప్రభుత్వమిచ్చిన జీఓ 34ను కొట్టేయాలని ఏపీ దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఆ విద్యుత్ కేంద్రాలను కేఆర్ఎంబీకి అప్పగించాలని ఏపీ కోరుతోంది. కృష్ణా జలాల వినియోగానికి సంబంధించిన ఇతర పిటిషన్లతో కలిపి వినాలని తెలంగాణ ప్రభుత్వ న్యాయవాది.. న్యాయ మూర్తికి విన్నవించారు. కేసుల వివరాలు సమర్పిస్తే పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని ధర్మాసనం చెప్పింది. ఆంధ్రప్రదేశ్ మధ్యంతర ఉత్తర్వులు కోరుతున్నందున ఈ కేసు విచారణ తేదీని తొలుత నిర్ణయిస్తామని చెబుతూ తదుపరి విచారణను వచ్చేనెల 12కు వాయిదా వేశారు. ఆలోపు ఇరుపక్షాలవారు అదనపు డాక్యుమెంట్లు సమర్పించడానికి అంగీకరించారు. తెలంగాణలో విద్యుత్ కేంద్రాల్లో 100 శాతం ఉత్పత్తి చేయాలని తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్ 34 విడుదల చేసింది. మొదట ఈ జీవోపై రైతులు తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తర్వాత ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించంది. ఏపీ పునర్విభజన చట్టానికి వ్యతిరేకంగా జీవో నెంబర్ 34 తెలంగాణ ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఆరోపిస్తోంది. సాగునీటికి ఉపయోగించాల్సిన నీటిని విద్యుత్ ఉత్పత్తికి వియోగిస్తున్నారని ప్రభుత్వం చెబుతోంది. అలా చేయడం ద్వారా నీరు వృథాగా సముద్రం పాలవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందుకే మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం కోరుతోంది. తాగు, సాగు నీటి జలాలు దక్కకుండా ప్రజల హక్కును హరిస్తోందని.. కృష్ణా జలాల పంపిణీ అవార్డును తెలంగాణ ఉల్లంఘింస్తోంది. విభజన చట్టాన్ని కూడా తెలంగాణ ఉల్లంఘిస్తోందని ఏపీ ప్రభుత్వం వాదిస్తోంది. శ్రీశైలం ప్రాజెక్టులో నీరు తక్కువగా ఉన్నా విద్యుత్ ఉత్పత్తి చేస్తోందని తెలిపింది. నీటి లభ్యత తక్కువగా ఉన్నా కూడా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ.. ఏపీ ప్రజాలకు తీవ్ర నష్టం చేకూరుస్తోందని పిటిషన్‌లో తెలిపింది. తెలంగాణ ప్రభుత్వ చర్యలు రాజ్యాంగ విరుద్ధమని, ఏపీ ప్రజల జీవించే హక్కు హరించటమేనని తెలిపింది. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏర్పడిన అపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్ణయాలను, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను కృష్ణా నది యాజమాన్య బోర్డు అమలు చేయడం లేదని ఫిర్యాదు చేసింది. దీనిపై తదుపరి విచారణలో సుప్రీంకోర్టు నిర్ణయం కీలకం కానుంది. మరో వైపు తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీ కోసం కేంద్రం అక్టోబరు 6న జారీ చేసిన విధివిధానాలపై కృష్ణా ట్రైబ్యునల్ విచారణ జరపనుంది. కేంద్రం ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీం కోర్టులో దాఖలు చేసిన కేసు ఈ నెల 29న విచారణకు రానున్నందున అంతవరకూ ట్రిబ్యునల్ విచారణను వాయిదా వేయాలని ఏపీ ప్రభుత్వం ఇదివరకు చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు అంగీకరించలేదు. దాంతో ఈనెల 22, 23వ తేదీల్లో కృష్ణా ట్రైబ్యునల్ విచారణ జరగనుంది

## ఫోన్ పే ద్వారా డబ్బులు దొంగలించే దొంగ అరెస్ట్




పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 23 (ప్రజాపాలన ప్రతినిధి.): నరసరావుపేటలోని పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ రద్దీగా ఉండే షాపులలో షాపు యజమానులకు మాయ మాటలు చెప్పి ఫోన్ పే ద్వారా డబ్బులు దొంగలించే వ్యక్తిని అరెస్టు చేయడం జరిగిందని నిందితుడు వేపూరి.శరత్ బాబు గా అంచులవారిపాలెం గ్రామం, రాజుపాలెం మండలం పల్నాడు జిల్లా వాసిగా గుర్తించి అతని వద్ద నుండి 8,66,600 రూపాయల నగదును మరియు సెల్ ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు గతంలో ఈ నేరస్తునిపై వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయాయని తెలిపారు. సైబర్ నేరాలకు సంబంధించి 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి నట్లయితే అకౌంట్స్ ఫ్రీజ్ చేయడం జరుగుతుందని ఎస్పీ తెలియజేశారు. ఈ కేసు విషయంలో క్రైమ్ అడిషనల్ %ప్రా% మరియు నరసరావుపేట %ఇబ్రా ఖ.ం%. మహేష్ అధ్వర్యంలో దర్యాప్తు బృందం వినుకొండ సీఐ సాంబశివరావు, ఎస్సై ఎం.వి.చరణ్, ఎన్.ప్రకాష్ రావు, ఏఎస్ఐ జి.పూర్ణ, శేషు, తిరుపతిరావు, బాలాజీ, అశోక్ బాబు పాల్గొన్నారు అని తెలిపారు

# ఈసారైనా లేడీ సూపర్ స్టార్ సత్తా చాటేనా?



లేడీ సూపర్ స్టార్ నయనతార ఓవైపు స్టార్ హీరోల చిత్రాలతో విజయఢంకా మ్రోగిస్తూనే మరోవైపు లేడీ ఓరియేంటెడ్ చిత్రాలతోనూ సత్తా చాటే ప్రయత్నం చేస్తోన్న సంగతి తెలిసిందే.ఇప్పటికే అమ్మడు నటించిన చాలా సోలో చిత్రాలు బాక్సాఫీస్ ముందుకొచ్చాయి.కానీ ఆవేవి పెద్దగా సౌండింగ్ అయితే చెయ్యని సినిమాలే. హారర్ థ్రిల్లర్ జానర్ లో లేడీ థియేటర్ కి తన బ్రాండ్ తోనే జనాల్ని రప్పించాలని కంకణం కట్టుకుని ముందుకెళ్తుంది. అందుకే బాక్సాఫీస్ వద్ద ఫలితాలతో సంబంధం లేకుండా సినిమాలు చేస్తోంది.తాజాగా ల్యాండ్ మార్క్ 75వ చిత్రం గా అన్నపూర్ణి లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకున్న సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది.అన్నింటిని పూర్తిచేసి డిసెంబర్ 1న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈసినిమాకి థమన్ సింగీతం అందించడం విశేషం. ఇంతవరకూ థమన్ ఈ జానర్ చిత్రాలకు సంగీతం అందించలేదు. దీంతో థమన్ కిది కొత్త రకమైన ఎక్స్ పీరియన్స అనే చెప్పాలి. ప్రస్తుతం ఆ సినిమా పనుల్లోనే బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా ఈ సినిమా అప్ డేట్ ని థమన్ అందించారు. ప్రస్తుతం తామంతా రీరికార్డింగ్ పనుల్లో క్షణం తీరిక లేకుండా ఉన్నామని...అంతా మారాథన్ లో మునిగిపో యమని తెలిపాడు. అలాగే సినిమా ఔట్ ఫుట్ బాగా వచ్చిందని..తప్పకుండా టీమ్ అందరి నమ్మకం నిజం అవుతుందని ధీమా వ్యక్తం చేసారు. చిత్ర యూనిట్ నుంచి లీకైన తొలి పాజిటివ్ ఫీడ్ బ్యాక్ ఇదే. నయనతార ఎలాగూ ప్రచారంలో పాల్గొనదు కాబట్టి ఆమె నుంచి ఎలాంటి పీడ్ బ్యాక్ రాదు.

# యానిమల్ ట్రైలర్ కి టైమ్ ఫిక్స్!




టాలీవుడ్ యంగ్ సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం లో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్టైనర్ యానిమల్ మూవీ డిసెంబర్ 1, 2023 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది. ఈ చిత్రం కి సంబందించిన ట్రైలర్ ను నేడు మేకర్స్ రిలీజ్ చేయనున్నారు. తాజాగా ఈ చిత్రం ట్రైలర్ రిలీజ్ కి టైమ్ ను ఫిక్స్ చేశారు మేకర్స్. నేడు మధ్యాహ్నం 1:30 గంటలకు ట్రైలర్ ను విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు.బాలీవుడ్ స్టార్ హీరో రన్బీర్ కపూర్ హీరోగా, రష్మిక మందన్న హీరోయిన్ గా నటించిన ఈ చిత్రం హిందీ, తెలుగు భాషలలో పాటుగా, ఇతర భారతీయ ప్రధాన బాషల్లో సినిమా రిలీజ్ కానుంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్ కోసం ఆడియెన్స్ ఎంతగానో ఎదురు చూస్తున్నారు.

## మంచు విష్ణు "కన్నప్ప" నుంచి ఇంట్రెస్టింగ్ ఫస్ట్ లుక్.!





టాలీవుడ్ డైనమిక్ స్టార్ మంచు విష్ణు హీరోగా తన కెరీర్ లోనే బిగ్గెస్ట్ అండ్ తన డ్రీం ప్రాజెక్ట్ అయినటువంటి "కన్నప్ప" చిత్రాన్ని ఇప్పుడు చేస్తున్న సంగతి తెలిసిందే. మరి ప్లానింగ్ లతో ఈ చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ తెరకెక్కిస్తున్నాడు. మరి న్యూజిలాండ్ లో షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి అయితే ఈరోజు మంచు విష్ణు పుట్టినరోజు కానుకగా అయితే ఫస్ట్ లుక్ పోస్టర్ ని రివీల్ చేశారు.మరి దీనిని అయితే ఇంట్రెస్టింగ్ విజువల్స్ తో అందించారు అని చెప్పాలి. బాణం విల్లు పట్టుకొని ప్రకృతి మహా శివలింగం ముందు ఎక్కుపెట్టిన వారియర్ గా ఇందులో కనిపిస్తున్నాడు. దీనితో వెంటనే ఆడియెన్స్ కి ఈ సినిమాతో మాత్రం తాను మంచి ట్రీట్ ఇవ్వబోతున్నాడు అనేలా ఉందని చెప్పాలి. ఇక ఈ సినిమాలో అనేక మంది గ్రాండ్ తారాగణం కనిపించనుండగా మణిశర్మ మరియు స్టీఫెన్ దేవస్సి లు సంగీతం అందిస్తున్నారు. అలాగే భారీ బడ్జెట్ తో మోహన్ బాబు ఈ సినిమాని నిర్మాణం వహిస్తున్నారు.

# సుమ వారసుడి కోసం మెగా సపోర్ట్




బుల్లితెర స్టార్ యాంకర్ సుమ, నటుడు రాజీవ్ కనకాల కొడుకు రోషన్ 'బబుల్ గమ్'అనే సినిమాతో వెండితెరకు హీరోగా ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసింది. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజ్ అయిన టీజర్, హాబీబీ అనే సాంగ్ ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ అందుకుంది.క్షణం, కృష్ణ అండ్ హిస్ లీల వంటి సక్సెస్ ఫుల్ మూవీస్ ని డైరెక్ట్ చేసిన రవికాంత్ పేరేపుఈసినిమాని తెరకెక్కించారు. ఇందులో రోషన్ సరసన మానస చౌదరి హీరోయిన్ గా నటిస్తుంది.ఈ క్రమంలోనే తాజాగా సినిమా నుంచి మరో సాంగ్ ని విడుదల చేశారు.'ఇజ్జత్' అంటూ సాగే ఈ పాటని మెగాస్టార్ చిరంజీవి రిలీజ్ చేయడం విశేషం. ఇక తాజాగా రిలీజ్ అయిన ఈ సాంగ్ ఫుల్ ఎనర్జిటిక్ మోడ్ లో సాగింది.ఈమధ్యసోషల్ మీడియాలో ర్యాప్ సాంగ్స్ ట్రెండ్ అవుతున్న నేపథ్యంలో మూవీ టీం దాన్ని క్యాష్ చేసుకునేందుకు ఇజ్జత్ సాంగ్ రిలీజ్ చేసింది.హైదరాబాది ర్యాప్ సాంగ్ తరహాలో ఉన్న ఈ పాటలో రోషన్ తన ఎనర్జీతో అదరగొట్టాడు. ముఖ్యంగా కొన్ని పోర్షన్స్ లో డాన్స్ కూడా ఇరగదీసాడు. పాటలో ర్యాప్ మూమెంట్స్ సాంగ్ కి మంచి హై ఇచ్చాయి. మ్యూజిక్ డైరెక్టర్ శ్రీ చరణ్ పాకాల యూత్ కి బాగా కనెక్ట్ అయ్యేలా ఈ సాంగ్ కంపోజ్ చేయగా హరి లిరిక్స్ రాసి పాడారు.హైదరాబాదీ స్లాంగ్ లో క్యాచీ లిరిక్స్ తో ఉన్న ఈ ర్యాప్ సాంగ్ రానున్న రోజుల్లో సోషల్ మీడియాలో వైరల్ అవ్వడం గ్యారెంటీ అని చెప్పొచ్చు. ముఖ్యంగా సాంగ్ లో ఉన్న హుక్ స్టెప్స్ ఇన్ స్టా రీల్స్ లో ట్రెండ్ అయ్యేలా కనిపిస్తోంది. సుమ కొడుకు రోషన్ కి ఇది డెబ్యూ మూవీనే అయినా టీజర్, సాంగ్స్ లో అతన్ని చూస్తుంటే ఎక్కడా ఆ ఫీలింగ్ రాలేదు. యాక్టింగ్ కానీ, డ్యాన్స్ కానీ చాలా ఈజ్ తో చేశాడు. మొత్తంగా బబుల్ గమ్ నుంచి రిలీజ్ అయిన ఈ లేటెస్ట్ సాంగ్ యూత్ కి బాగా కనెక్ట్ అవుతుందనిచెప్పడంలో సందేహం లేదు. ప్రస్తుతం పోస్టు ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం డిసెంబర్ 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణ సంస్థతో కలిసి మహేశ్వరి మూవీస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా శ్రీ చరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు.


# పవన్ వీడియో వైరల్.. రోడ్డుపైనే అలా..



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రస్తుతం ఎంత బిజీగా ఉన్నారో తెలిసిందే. ఓవైపు సినిమాలు మరోవైపు రాజకీయాలు అంటూ క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు. ఇక రాజకీయాలకు సంబంధించి ట్విట్టర్ లో యాక్టివ్ గా ఉండే పవన్ కొద్ది నెలల క్రితం ఇన్స్టాగ్రామ్ లోకి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈయనకు ఇన్స్టాగ్రామ్ లో 2.8 మిలియన్ ఫాలోవర్స్ ఉన్నారు. ట్విట్టర్ లో ఎప్పుడూ రాజకీయాల గురించి పోస్టులు పెట్టే పవన్ ఇన్ స్టాగ్రామ్ లో మాత్రం ఎప్పుడో ఓసారి ఆసక్తికర పోస్ట్ పెడుతున్నారు. ఓ రెండు వారాల కింద నరేంద్ర మోడీ సభ గురించి ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ పెట్టిన పవన్ తాజాగా ఓ కుక్క గురించి పోస్ట్ చేయడం సర్వత్రా ఆసక్తికరంగా మారింది. బేగంపేట్ ఎయిర్ పోర్ట్ లో ఓ పోలీస్ కుక్కతో పవన్ సరదాగా ఉన్న వీడియోను షేర్ చేస్తూ.." నేను బేగంపేట ఎయిర్ పోర్ట్ లో నా ఫ్లైట్ ఎక్కేందుకు ఎదురుచూస్తుండగా నా కోసం ఓ సర్ ప్రైజ్ విజిటర్ వచ్చాడు. అతను ఎవరో కాదు పోలీస్ డాగ్ స్క్వాడ్ లో ఉండే బిందు. అది నాతో చాలా స్నేహంగా ఉంది. తన తోకని ఆసక్తి గా ఊపింది. తను నాలో ఉత్సాహం నింపింది. నేను విమానం ఎక్కేముందు అనుకోని అందమైన అనుభూతి ఇచ్చింది" అంటూ రాసుకోచ్చాడు పవన్. దీంతో పవన్ చేసిన ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. ఇది చూసిన ఫ్యాన్స్, నెటిజన్స్ పోలీస్ డాగ్ తో పవన్ క్యూట్ వీడియో అదిరింది అంటూ కామెంట్స్ చేస్తున్నారు. హరిహర వీరమల్లు సినిమాల్లో నటిస్తున్నాడు. వీటిలో ఉస్తాద్ భగత్ సింగ్ కొంత భాగం షూటింగ్ పూర్తి చేసుకుంది. రీసెంట్ గానే ఓ షెడ్యూల్ మొదలవగా పవన్ పొలిటికల్ ఈవెంట్స్ వల్ల ఆ షెడ్యూల్ కాస్త వాయిదా పడింది.హరిష్ శంకర్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. గబ్బర్ సింగ్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రాబోతున్న సినిమా కావడంతో ఈ సినిమా కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కానీ షూటింగ్ పలుమార్లు వాయిదా పడడం అభిమానుల్ని నిరాశకు గురిచేస్తుంది. ఎన్నికల దగ్గర పడుతున్న వేళ పవన్ ఎక్కువగా రాజకీయాలకు ప్రాముఖ్యత ఇస్తున్నారు. అందుకే ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న. పవన్ సినిమాలన్నీ హెూల్డ్ లో ఉన్నాయి. ఎలక్షన్స్ తర్వాతే పవన్ మళ్లీ తన సినిమా షూటింగ్స్ లో జాయిన్ అయ్యే అవకాశం ఉంది.



# పుష్ప 2 ఎంత పెరిగి పర్వాలేదు!



అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో ఇప్పటికే వచ్చిన పుష్ప కి పాన్ ఇండియా రేంజ్ లో భారీ విజయం దక్కిన విషయం తెల్సిందే. అందుకే ఇప్పుడు ఆ సినిమాకు సీక్వెల్ గా రూపొందుతున్న పుష్ప 2 పై కూడా అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా పుష్ప 2 ఉంటుందని దర్శకుడు సుకుమార్ చాలా నమ్మకంగా చెబుతున్నాడు. ఇప్పటి వరకు మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ లో వచ్చిన, రాబోతున్న సినిమాల్లో ఇదే అత్యధిక బడ్జెట్ సినిమా అన్నట్లుగా మీడియా వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. పుష్ప 2 సినిమా విషయంలో కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాజమౌళి సినిమా స్థాయిలో ఖర్చు పెట్టేస్తున్నారు. మరీ అంత బడ్జెట్ రికవరీ సాధ్యమేనా అంటూ కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పుష్ప అనేది ఒక బ్రాండ్. అందుకే ఆ బ్రాండ్ పై ఎంత ఖర్చు పెట్టినా కూడా రెండు మూడు రెట్ల లాభం రావడం ఖాయం. కనుక ఆందోళన అక్కర్లేదు అనేది కొందరి అభిప్రాయం. పుష్ప 2 సినిమా యొక్క బడ్జెట్ మొదటి పార్ట్ తో పోల్చితే చాలా ఎక్కువ. అయితే ఇప్పుడు మొదటి పార్ట్ తో పోల్చితే ఇప్పుడు పుష్ప 2 పై ఉన్న బజ్ ఎన్నో రెట్లు ఎక్కువ. అందుకే ఎంత బడ్జెట్ పెట్టినా ఇబ్బంది లేదు అనేది సినీ వర్గాల అభిప్రాయం.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.